WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం 27 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 209
పేజీలు: 08 | వెల: రూ.2:00




## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

### హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

పనాజి,జూలై24(సాక్ష్యం): గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు

మిగతా 2 లో..




## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

### ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
### డీఎన్‌ఏ టెస్టుతో బట్టబయలైన మోసం
### కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూలై26(సాక్ష్యం): సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు.ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్

మిగతా 2 లో..

# స్విగ్గీ పొలిటిక్స్ నడుస్తొన్నాయ్

**సిద్ధాంత రాజకీయలు లేవు..**

- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- సిఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదానం



హైదరాబాద్,జూలై26(సాక్ష్యం): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్యత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ–, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ

మిగతా 3 లో..




# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

న్యూఢిల్లీ,జూలై26(సాక్ష్యం): ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు– ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉ న్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా



ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ–నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి



న్యూఢిల్లీ,జూలై26(సాక్ష్యం): పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం

మిగతా 3 లో..

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి?
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా, గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్‌రావు

హైదరాబాద్,జూలై24(సాక్ష్యం): సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు– చేసిన సదస్సులో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు

మిగతా 2 లో..

# అన్ని లెక్కలు తీస్తాం

- వడ్డీతో సహా కలిపి చెల్లిస్తాం
- రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు
- వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా
- మా పభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బీఆర్‌ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జూలై26(సాక్ష్యం): తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని..

మిగతా 2 లో..

## బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం


### జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు

పాట్నా,జూలై26(సాక్ష్యం): అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు– తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు

మిగతా 3 లో..

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం



హైదరాబాద్,జూలై26(సాక్ష్యం): హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు– నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు– ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది.

మిగతా 2 లో..

## విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న వాహనం
### ఇద్దరు పోలీస్ అధికారుల మృత్యువాత

హైదరాబాద్,జూలై26(సాక్ష్యం): యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న పోలీసు అధికారుల కారు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది. ఇందులో ఇద్దరు అధికారులు మృతి చెందారు. మృతులు ఇద్దరూ ఏపీకి చెందిన డీఎస్పీలు చక్రధర్‌రావు(57),

మిగతా 3 లో..

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

హైదరాబాద్,జులై 26(సాక్ష్యం): సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని



రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు– రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

మొదటిపేజీ తరువాయి..

దీంతో పాటు– మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు– ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు– నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు– వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు–తుండగా.. వరద ఉద్ధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు– వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళు_న్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ–ఎంసీలు, ఏపీకి 513 టీ–ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ–ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ–ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ–ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ–ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటు–ందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ–ల్లో అవగాహన కల్పించారని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులటరే బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు– చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒక్కసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని చంద్రబాబు అంటు–న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్లు వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ–ఎంసీలు సరిపోతలేదని 40 టీ–ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిందని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు–న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# అన్ని లెక్కలు తీస్తాం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు



వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ–ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ–ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

మొదటిపేజీ తరువాయి..

బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్‌మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేతలకన్నా పార్టీయే సుప్రీం

మహబూబ్ నగర్,జూలై26(సాక్ష్యం): బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని



కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు– భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు– జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు– ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థల వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు–చేసినట్లు– తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేదే లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు– ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు– ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే–జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి.

# స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

**మొదటిపేజీ తరువాయి..**

తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు– అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్పేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియాలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల నుంచే నిజాయితీ గల రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీలకో పై చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# వర్షాల దృష్ట్యా శివంపేటమండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి !

## ఎస్.ఐ మధుకర్ రెడ్డి!!

సాక్ష్యం న్యూస్, శివంపేట: ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శివంపేట మండల ప్రజలు చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ కూడా వెళ్ళొద్దని అన్నారు.ప్రజలకుసూచనలుఅత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదు, స్పీడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అతి వేగంగా వాహనాలను నడపరాదు. ప్రమాద కారణాల దృష్ట్యా ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాలో విద్యుత్మోటర్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటడానికి ప్రయత్నించరాదు. శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

నాంపల్లి బ్రాంచ్, చిరునామా: 5-9-100, దోయెన్ ట్రేడ్ హౌస్, పిజి రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001.
ఫోన్ : 76250 79104, 040-23233385.
Email : hyderabad@canfinhomes.com
(CIN No.: L85110KA1987PLC008699)

**స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన**

APPENDIX - IV - A [see proviso to rule 9 (1)]

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తి విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

తేది. 12.08.2025 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" ప్రాతిపదికన ఈ-వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి శ్రీ విజ్జా శ్రీకాంత్ & శ్రీమతి విజ్జా ఆశా రాణి గార్లను తేది. 01.07.2025 నాటికి రూ.39,28,170/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే) మరియు ఇతర ఖర్చుల రికవరీ కొరకు.

రిజర్వు ధర రూ. 20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు రూ. 2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే)

**స్థిరాస్తి వివరములు**

తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, కీసర మండలం, కుందనపల్లి గ్రామం, సర్వే నెం. 141/ప, 142/ప, 144, 145/ప, 146, 147, 148/ప, 1489/ప, 156/ప, 157, 158/ప, ... ప్లాట్ నెం.302. ప్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 233 & 234, తూర్పు: 40' అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 225, దక్షిణం: ప్లాట్ నెం. 228. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, తూర్పు: ప్లాట్ నెం. 301, పడమర: 6 అ॥ల సాధారణ దారి / ప్రవేశం, దక్షిణం: ఓపెన్ టు స్కై.
ఋణభారములు : లేవు
అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్: (www.canfinhomes.com) నందు ఇవ్వబడినవి.

తేది : 26.07.2025
ప్రదేశం : హైదరాబాద్-నాంపల్లి శాఖ

సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## CSB Bank — Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan avalled by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 05th August 2025 at 10:30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal. Outstanding as on 24/07/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **HYDERABAD** | | | | |
| 1 | Dawood Baig | 3397822 | 001 | 89,063.00 | 31.90 |
| 2 | Kothwal Mallikarjun Rao | 7332100 | 001 | 2,02,840.00 | 59.00 |
| | **SECUNDERABAD** | | | | |
| 3 | Malekpetolu Rajesh | 4305181 | 001 | 2,40,487.00 | 40.00 |
| | **A S RAO NAGAR** | | | | |
| 4 | Gisala Sujatha | 8211069 | 001 | 5,40,159.00 | 90.10 |
| 5 | Sirisha Marapakula | 5010698 | 001 | 1,65,338.00 | 27.90 |
| | **UPPAL** | | | | |
| 6 | Lingala Mallesh | 7825901 | 001 | 3,62,455.00 | 60.50 |
| 7 | Macherla Sri Hari | 7313827 | 002 | 5,64,023.00 | 94.50 |
| 8 | S Daniel | 7638653 | 003 | 11,24,568.66 | 199.40 |
| | **WARRANGAL** | | | | |
| 9 | Bandari Sadanandam Bandari | 4301109 | 001 | 46,398.94 | 10.10 |
| 10 | Barupati Shankar | 4274609 | 001 | 1,85,248.00 | 32.50 |
| 11 | Jakkula Nagaraju | 4878304 | 001 | 1,54,679.89 | 34.10 |
| 12 | L Suresh | 8133207 | 001 | 3,49,303.00 | 64.00 |
| 13 | Paka Sai Prakash | 8210494 | 001 | 6,81,912.00 | 116.60 |
| 14 | Parunandi Krupakar | 4601729 | 001 | 1,64,464.00 | 29.10 |
| 15 | Sareddy Suresh | 7727383 | 001 | 1,69,591.50 | 30.10 |
| | **STATION GANPUR** | | | | |
| 16 | Munigela Vijay | 8149139 | 001 | 4,51,410.50 | 81.00 |
| | **KARIMNAGAR** | | | | |
| 17 | Mohd Abdul Basheer | 7911669 | 001 | 3,06,446.00 | 51.20 |
| | **JANGAON** | | | | |
| 18 | Kanjarla Murali | 8210350 | 001 | 1,86,124.00 | 30.80 |
| | **MULUGU** | | | | |
| 19 | Nagulagani Sandeep | 4862866 | 001 | 37,756.00 | 6.26 |
| | **ETURUNAGARAM** | | | | |
| 20 | Katukuri Kiran Kumar | 4994236 | 001 | 2,01,262.00 | 35.50 |
| 21 | Shaik Haseena | 4871569 | 001 | 1,15,149.00 | 19.80 |
| 22 | Shaik Mujamel | 7795123 | 001 | 1,51,938.00 | 26.10 |
| 23 | Ummagani Yakaiah | 7741034 | 001 | 35,925.00 | 6.00 |
| | **BHUPALAPALLY** | | | | |
| 24 | Ailapuram Shankarachary | 4803101 | 001 | 1,53,147.50 | 25.50 |
| 25 | Ambala Dilip Kumar | 5004568 | 001 | 1,79,876.00 | 30.00 |
| 26 | Gade Shivaiah | 4867091 | 001 | 1,24,565.00 | 21.90 |
| 27 | Pakkala Ravinder | 4793458 | 001 | 1,37,622.00 | 23.00 |
| 28 | Palikala Ajay | 5003914 | 001 | 28,772.00 | 4.80 |
| | **LAXMIDEVIPALLI** | | | | |
| 29 | Gorentla Madhusudhan Raju | 5004598 | 001 | 39,599.00 | 6.60 |
| 30 | Madem Venkat Sagar | 4998221 | 001 | 1,14,329.00 | 19.60 |
| | **MANUGURU** | | | | |
| 31 | Madevi Shirisha | 5003676 | 001 | 38,258.00 | 6.80 |
| 32 | Mella Srikanth | 5005393 | 001 | 81,758.00 | 13.70 |
| 33 | Thellam Shankaraiah | 5010975 | 001 | 1,46,657.00 | 24.60 |
| | **KHAMMAM** | | | | |
| 34 | Gaddala Sailaja | 5063746 | 001 | 62,887.50 | 19.20 |
| 35 | Thumati Vijay Kumar | 5072303 | 001 | 46,390.50 | 8.00 |
| 36 | Valleboyina Sujatha | 8210226 | 001 | 3,32,479.00 | 56.20 |
| 37 | Vulli Sharath | 5069777 | 001 | 42,266.00 | 7.40 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**TELANGANA | 27.07.2025** — **Sd/- Authorized Officer, CSB Bank**

# సిఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 12వ పట్టభద్రుల దినోత్సవం

మేడ్చల్ లోని సిఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 12వ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో 2000 మందికి పైగా విద్యార్థులు పట్టాలు అందుకున్నారు.ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ అవార్డులు అందజేశారు. శ్రీ శ్రీధర్ గాడే, Vice President – Engineering & Responsible AI, Freshworks ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.



ఈ కార్యక్రమంలో శ్రీ భూపాల్ రెడ్డి (వైస్ చైర్మన్), శ్రీ శ్రీసైలం రెడ్డి (కార్యదర్శి & కరస్పాండెంట్), డా. ఎ. శ్రీనివాసుల రెడ్డి (ప్రిన్సిపాల్) మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి ఆనందంగా పాల్గొన్నారు. వేడుకలు జాతీయ గీతంతో ముగిశాయి.

# దేశ రక్షణ కోసం ప్రతి ఇంటి నుండి ఒకరు సైన్యంలో చేరాలి

## కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 26 (సాక్ష్యం న్యూస్):



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీమండల కేంద్రంలోని స్థానిక కార్గిల్ సెంటరులో కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ ఘనంగా నిర్వహించారు. అనంతరం రాంబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాకిస్తాన్ చొరబాటుదారులను ఎదురుకునే క్రమంలో మన భారత సోల్జర్స్ అమరులైన కార్గిల్ అమర వీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జులై 26 న కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకోవడం భారతదేశ పౌరులుగా మన కర్తవ్యం. మనదేశం కొరకు ప్రాణాలు త్యాగం చేసిన కార్గిల్ అమరవీరులకు జోహార్లు నివాళులు అర్పించడం మన అదృష్టమని అన్నారు.అలాగే మన బలగాలు ఎండనకా,వాననకా రెయి పగలు బార్డర్లో శత్రుమూకలు మన దేశ పొలిమెర్లకు రాకుండా నిలువరించ గలుగుతున్నారు కాబట్టే మనం మన దేశంలో,రాష్ట్రంలో సుఖ జీవనం గడుపుతున్నామని,మన భారత సైనికులకు యావత్ భారత దేశం రూణపడి ఉండాలని వారే లేకపోతే దేశం చిన్నాభిన్నం ఐపోయేదని వారి త్యాగాలకు మనం ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్గిల్ దివస్ కార్యక్రమానికి మరిపెడ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ ,



భూక్యా సుధాకర్ పాల్వాయి భాస్కర్ ,బింగి రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు వివిధ పాఠశాల విద్యార్థులు . రాజకీయ నాయకులు ప్రముఖులు. తదితరులు పాల్గొన్నారు

# బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..**



ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ–వల ప్రకటించారు

# విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

శాంతారావు(54)గా గుర్తించారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న స్కార్పియో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. రోడ్డు అవతలివైపు పడింది. అటుగా వస్తున్న లారీ.. స్కార్పియోను ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా




స్థలికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన మృత దేహాలను బయటకు తీశారు. మృతులిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో ఏఎస్పీ కోకా రామ్ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింగరావును ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనపు ఎస్పీ రామ్‌ప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయింది. నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయిందని, ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## CSB Bank — Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan avalled by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 05th August 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs

| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 24-07-2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **VIJAYAWADA** | | | | |
| 1 | Bandi Lakshman Reddy | 4014304 | 001 | 1,68,400.39 | 29.10 |
| 2 | Chilamkuri Bhavana | 7416015 | 001 | 2,48,005.50 | 41.00 |
| 3 | Gottipati Narendra Kumar | 7950541 | 001 | 1,52,934.50 | 25.30 |
| 4 | Kruthiventi Sri Rama Srikanth | 7805038 | 001 | 7,91,945.00 | 149.00 |
| 5 | Marupilla Yellagi | 1598119 | 001 | 2,50,147.00 | 41.90 |
| 6 | Molabanti Siva Naga Raju | 7388225 | 001 | 1,94,980.50 | 32.60 |
| 7 | Nidumolu Pragna Latha | 7555728 | 001 | 9,23,440.00 | 174.00 |
| 8 | Tayyala Naga Lakshmi | 3704645 | 002 | 1,09,815.46 | 27.00 |
| 9 | Vinnakota Srinu | 7675127 | 001 | 82,003.50 | 16.90 |
| | **BHIMAVARAM** | | | | |
| 10 | Mallimpalli Subhakara Rao | 5007754 | 001 | 1,20,977.00 | 20.30 |
| | **RAJAMUNDRY** | | | | |
| 11 | Lalam Yasoda | 4760568 | 001 | 71,222.00 | 14.20 |
| | **VISAKHAPATNAM** | | | | |
| 12 | Cheekati Mohan Rao | 4885366 | 001 | 1,16,347.00 | 20.50 |
| 13 | Mylabathula Joseph Jaya Kumar | 3706614 | 001 | 1,13,071.64 | 22.10 |
| | **NARSIPATNAM** | | | | |
| 14 | Mortha Arjuna Rao | 7397022 | 001 | 53,185.00 | 11.00 |
| 15 | Pantham Swami | 5010791 | 001 | 62,026.00 | 10.70 |
| 16 | Sabbavarapu Srinuvasa Rao | 4999270 | 001 | 36,135.00 | 6.00 |
| | **VIZIANAGARAM** | | | | |
| 17 | Allada Daralaxmi | 5008509 | 001 | 1,95,946.00 | 34.20 |
| 18 | Botta Gopi | 5002108 | 001 | 1,15,914.00 | 19.60 |
| 19 | Dasari Sowjanya | 4595339 | 001 | 71,010.00 | 12.00 |
| 20 | Devara Santhi | 7406210 | 001 | 1,20,857.00 | 20.30 |
| 21 | Dukka Appalanarayana | 5002756 | 001 | 1,01,308.00 | 18.10 |
| 22 | Dukka Praveen Kumar | 5005858 | 001 | 43,678.00 | 7.40 |
| 23 | Jami Sekhar Babu | 5009515 | 001 | 70,357.00 | 12.80 |
| 24 | Kaki Pavithra | 5008961 | 001 | 64,802.00 | 10.90 |
| 25 | Konathala Kondamma | 5008414 | 001 | 1,65,537.00 | 27.80 |
| 26 | Mahammad Azimuddin | 4665746 | 001 | 27,864.00 | 5.00 |
| 27 | Miriyala Prasad Rao | 5009462 | 001 | 1,63,311.00 | 27.60 |
| 28 | Pinniti Appalaraju | 4995826 | 002 | 2,63,865.00 | 46.30 |
| 29 | Reddi Sai | 5010902 | 001 | 32,989.00 | 5.60 |
| | **KAKINADA** | | | | |
| 30 | Garaga Swameeji Garaga | 4516690 | 001 | 71,253.00 | 11.90 |
| 31 | Jagga Syam Stephen | 7915730 | 001 | 2,73,335.00 | 47.10 |
| 32 | Mondru Sri Lakshmi | 7544173 | 001 | 2,66,383.00 | 44.50 |
| 33 | Muthangi Ramya Theja | 7476827 | 001 | 1,04,512.00 | 17.40 |
| | **RAMACHANDRAPURAM** | | | | |
| 34 | Ainavilli Ramoji | 8138680 | 001 | 87,310.00 | 16.10 |
| 35 | Allampalli Veeramani | 4994403 | 001 | 75,504.00 | 13.00 |
| 36 | Boola Suresh | 7817803 | 001 | 3,12,016.00 | 52.70 |
| 37 | Chegondi Annavaram | 4729524 | 001 | 1,16,196.00 | 20.40 |
| 38 | Ganja Varalakshmi | 7470267 | 001 | 1,17,498.00 | 23.10 |
| 39 | Kommu Balaji | 4594207 | 001 | 46,032.50 | 8.00 |
| 40 | Kondayapalepu Suresh | 4488355 | 001 | 80,512.00 | 13.60 |
| 41 | Maroju Lovaraju | 4698423 | 001 | 55,285.00 | 9.50 |
| 42 | Mudi Srijayadurga | 4523190 | 001 | 33,951.00 | 5.70 |
| 43 | Nakkina Nagamani | 4535152 | 001 | 86,307.00 | 14.50 |
| 44 | Palla Veera Venkata Satya Subbarao | 7389328 | 001 | 2,18,929.00 | 36.50 |
| 45 | Peruri Srinivasu | 7369995 | 001 | 78,809.91 | 13.00 |
| 46 | Rayudu Manikanta | 4323919 | 001 | 1,10,358.00 | 19.00 |
| 47 | Seekolu Chakravarthi | 4669928 | 001 | 88,773.00 | 15.10 |
| 48 | Tatapudi Suneetha | 4878043 | 001 | 44,910.00 | 7.50 |
| 49 | Tekumudi Srinivasu | 7920289 | 001 | 2,89,179.00 | 48.90 |
| 50 | Veer Venkat K | 3575561 | 001 | 1,09,187.00 | 18.80 |
| | **RAJAM** | | | | |
| 51 | Buri Ravi | 5006144 | 001 | 41,583.00 | 7.00 |
| 52 | Dharmana Urmila | 4558776 | 001 | 57,998.00 | 9.75 |
| 53 | Mantha Srinivasarao | 4705598 | 001 | 1,54,492.00 | 27.09 |
| 54 | Mogadala Vinod Kumar | 4788889 | 001 | 35,613.00 | 5.95 |
| 55 | Muppidi Eswara Rao | 4499943 | 001 | 50,063.00 | 8.47 |
| 56 | Nagavamsam Siva | 4324561 | 001 | 1,91,497.00 | 32.00 |
| 57 | Rajugiri Satheesh Babu | 4444021 | 001 | 34,314.41 | 5.94 |
| 58 | Salla Lakshminarayana Karteek | 4692247 | 001 | 1,48,382.00 | 24.80 |
| | **NIDADAVOLU** | | | | |
| 59 | Bommidi Kanakalakshmi | 4995015 | 001 | 1,95,717.00 | 33.80 |
| 60 | Gudavalli Dhana Sankar Nagaraju | 4991673 | 001 | 1,01,350.00 | 17.80 |
| 61 | Kondeti Trimurthulu | 8204131 | 001 | 6,11,024.00 | 145.00 |
| 62 | Paipuri Adi Lakshmi | 5005745 | 001 | 99,839.00 | 16.70 |
| | **ELURU** | | | | |
| 63 | Juttika Eswar Pradeep Kumar | 7700452 | 001 | 66,536.60 | 11.80 |
| 64 | Kannuri Madhu | 7949535 | 001 | 4,30,874.00 | 72.00 |
| | **PEDDAPURAM** | | | | |
| 65 | Adabala Veera Naga Durgaprasad | 4725190 | 001 | 57,494.00 | 10.00 |
| 66 | Adabala Vijaya Durga | 4994753 | 001 | 1,38,516.00 | 25.20 |
| 67 | Akula Karthika Devi | 5006372 | 001 | 2,14,876.00 | 35.90 |
| 68 | Arjumpudi Durga Devi | 4999283 | 001 | 62,940.00 | 11.00 |
| 69 | Baragati Somaraju | 4590972 | 001 | 1,83,297.00 | 30.50 |
| 70 | Dhanisetti Malleswararao | 4547776 | 001 | 98,948.00 | 18.00 |
| 71 | Godugu Lova Satya Narayana | 7976719 | 001 | 34,430.00 | 5.70 |
| 72 | Jallella Rambabu | 4438976 | 001 | 28,506.00 | 5.20 |
| 73 | Jatla Durga Chaitanya Sai | 4427750 | 001 | 2,15,610.00 | 36.00 |
| 74 | Kotam Swarajya Lakshmi | 7364505 | 001 | 79,701.00 | 14.20 |
| 75 | Kotha Manikyam | 7453469 | 001 | 2,64,232.00 | 45.30 |
| 76 | Nalam Veera Venkata Praveen | 5001643 | 001 | 1,53,935.00 | 25.60 |
| 77 | Pasagodugula Dongababu | 5001439 | 001 | 89,719.00 | 15.60 |
| 78 | Pasila Srinivasu | 4518941 | 001 | 3,54,551.00 | 59.40 |
| 79 | Patharapalli Sudheerbabu | 4683088 | 001 | 56,823.00 | 10.00 |
| 80 | Rutthala Madhavi | 4650720 | 001 | 83,839.00 | 15.00 |
| 81 | Siddantapu Gracy | 4915888 | 001 | 65,756.00 | 11.40 |
| 82 | Uggina Gangaraju | 4481399 | 001 | 88,304.00 | 15.50 |
| | **ANAKAPALLE** | | | | |
| 83 | Badampudi Sankar | 4883515 | 001 | 57,471.73 | 9.50 |
| 84 | Dadi Lavan Kumar | 4450165 | 001 | 30,615.00 | 5.10 |
| 85 | Gatta Nagesh | 4309575 | 001 | 2,23,008.50 | 37.30 |
| 86 | Gollavilli Venkata Rao | 7885817 | 001 | 2,34,755.00 | 40.80 |
| 87 | Jonnakuti Chandra Sekhar | 8199912 | 001 | 2,28,884.00 | 38.20 |
| 88 | Kodukula Bhagavan Sarma | 4990465 | 001 | 77,661.00 | 13.40 |
| 89 | Kottapalli Deepa | 7952804 | 001 | 2,12,236.00 | 35.50 |
| 90 | Matthurthi Guna Shekar | 4998046 | 001 | 37,352.00 | 6.40 |
| 91 | Medasetti Ramu | 8208973 | 001 | 2,66,883.00 | 45.10 |
| 92 | Nadigatla Lokesh | 5001049 | 001 | 1,08,730.00 | 18.20 |
| 93 | Nanepalli Ravi Kumar | 7575218 | 001 | 1,28,312.00 | 21.50 |
| 94 | Palla Sai Latha Sri | 8215267 | 001 | 2,50,379.00 | 41.90 |
| 95 | Srinivasaraju Nagidi | 4771518 | 001 | 83,220.00 | 15.10 |
| 96 | Vnumu Lakshmi Bhavani | 7849509 | 001 | 3,20,480.00 | 56.30 |
| | **ANANTAPUR** | | | | |
| 97 | Avilaganda Naga Lakshmi | 7658166 | 001 | 1,91,445.00 | 32.00 |
| 98 | Beemireddy Govinda Reddy | 7407694 | 002 | 12,10,758.25 | 204.70 |
| 99 | Dasari Aruna | 7720670 | 001 | 4,01,232.50 | 68.10 |
| 100 | E Pavan Kumar | 4548378 | 001 | 1,42,402.50 | 25.00 |
| 101 | Madiga Satheesh | 4629701 | 001 | 59,882.94 | 13.20 |
| 102 | Marthala Kavitha | 5005886 | 001 | 1,10,426.00 | 18.90 |
| 103 | Medara Nandini | 5003001 | 001 | 1,74,754.00 | 29.20 |
| 104 | P Anitha Naidu | 7765499 | 001 | 33,741.00 | 6.30 |
| 105 | Sugali Sujatha | 4859197 | 001 | 1,94,705.00 | 34.70 |
| | **ONGOLE** | | | | |
| 106 | Bellam Ranjith Kumar | 7452899 | 001 | 3,76,633.50 | 62.30 |
| 107 | Mohammad Raziya Begum | 8216684 | 001 | 3,10,414.00 | 51.90 |
| 108 | Sreekanth Pusapati | 8212432 | 001 | 1,68,715.00 | 28.20 |
| | **GAJUWAKA** | | | | |
| 109 | Anga Sandhya | 4998561 | 001 | 81,343.00 | 17.40 |
| 110 | Arikatla Lakshmi Narayana Reddy | 7449016 | 001 | 50,315.50 | 8.70 |
| 111 | Bongupilli Ramachandrarao | 7758234 | 001 | 1,32,955.00 | 22.40 |
| 112 | Dharmala Govindareddy | 8190296 | 001 | 1,09,295.00 | 18.50 |
| 113 | Mulampaka Anantha Venkata Narasinga Rao | 7426766 | 001 | 6,67,153.00 | 112.70 |
| 114 | Pilla Mangamahalakshmi | 7573750 | 002 | 23,11,240.00 | 392.60 |
| 115 | Tangella Lavaraju | 8205721 | 001 | 1,04,585.00 | 17.60 |
| | **TADEPALLIGUDEM** | | | | |
| 116 | Baluvu Naga Venkata Sai Satyanarayana | 4732047 | 001 | 52,202.75 | 8.60 |
| | **CHODAVARAM** | | | | |
| 117 | Anaparthi Syamala Rao | 4601523 | 001 | 1,37,228.00 | 22.98 |
| 118 | Bera Mounika | 5010878 | 001 | 1,54,806.00 | 27.15 |
| 119 | Ganisetti Harish | 4550404 | 001 | 3,45,498.00 | 63.82 |
| 120 | Kirla Lakshmi | 4578917 | 001 | 1,75,718.00 | 29.29 |
| 121 | Lotla Siva Kumar | 4713961 | 001 | 1,30,682.00 | 22.40 |
| 122 | Nadupuri Sankara Rao | 4622141 | 001 | 51,331.00 | 9.20 |
| 123 | Nalla Ram Kumar | 5006339 | 001 | 77,067.00 | 12.84 |
| 124 | P Varaha P C Pradeep | 7720916 | 001 | 5,31,538.00 | 89.31 |
| 125 | Pilli Kalyani | 4334330 | 001 | 2,03,215.00 | 34.98 |
| 126 | Regina Appparao | 4864049 | 001 | 1,20,295.00 | 20.87 |
| 127 | Senapathi Nagaraju | 5001967 | 001 | 75,273.00 | 12.51 |
| 128 | Tanakala Tatam Naidu | 4506473 | 001 | 1,12,618.00 | 23.48 |
| 129 | Thatituri Hemanth | 4499507 | 001 | 33,024.00 | 5.67 |
| 130 | Thotakoora | 4546994 | 001 | 1,04,699.00 | 18.15 |
| | **PEDAGUMMALURU - ADDAROAD** | | | | |
| 131 | Essai Vamsi | 5008628 | 001 | 1,69,892.00 | 29.10 |
| 132 | Kare Pavani | 4867651 | 001 | 98,551.00 | 16.40 |
| 133 | Karri Krishnamurthy | 7791252 | 002 | 3,60,967.50 | 60.60 |
| 134 | Vasapalli Gaalamma | 8160765 | 001 | 32,542.00 | 5.40 |
| | **YELAMANCHILI** | | | | |
| 135 | Bathu Jeevan Apparao | 5005406 | 001 | 36,905.00 | 6.15 |
| 136 | Chekuri Ravi Babu | 4960275 | 001 | 6,52,362.50 | 111.00 |
| 137 | Kolli Manikanta | 4997952 | 001 | 84,063.50 | 14.75 |
| 138 | Md Muskan | 5010324 | 001 | 1,50,133.50 | 25.17 |
| 139 | Yellamanchili Manikanta Sekhar | 7750384 | 001 | 7,72,960.00 | 128.00 |
| | **S KOTA** | | | | |
| 140 | Chintala Atchutharao | 4830212 | 001 | 43,440.00 | 7.50 |
| 141 | Dadi Lakshmi | 4999256 | 001 | 1,66,335.00 | 29.00 |
| 142 | Musinana Murali | 4525095 | 001 | 40,508.00 | 7.00 |
| 143 | Pedagadi Saisri | 4845597 | 001 | 2,14,876.00 | 37.70 |
| | **KOTHAVALASA** | | | | |
| 144 | Chukka Saraswathi | 4479461 | 001 | 89,011.00 | 17.10 |
| 145 | Koduru Prasad | 4480961 | 001 | 1,59,392.00 | 26.70 |
| 146 | Majji Nagaraju | 7349996 | 001 | 1,00,137.00 | 17.60 |
| 147 | Papana Appalanaidu | 5009075 | 001 | 1,58,994.00 | 32.80 |
| 148 | Yadla Demudu Babu | 5010627 | 001 | 86,037.00 | 14.50 |
| | **AKIVIDU** | | | | |
| 149 | Somala Durga Prasad | 5008112 | 001 | 1,46,548.00 | 24.70 |
| | **SABBAVARAM** | | | | |
| 150 | Balireddi Pentayya | 4722173 | 001 | 60,541.00 | 10.20 |
| 151 | Banda Raj Kumar | 4553439 | 001 | 2,75,534.60 | 45.50 |
| 152 | Eppili Tata Rao | 4587767 | 001 | 2,75,052.50 | 45.50 |
| 153 | Gavara Simhachalam Naidu | 4832591 | 001 | 4,75,292.00 | 82.00 |
| 154 | Gorli Varalakshmi | 4701527 | 001 | 2,19,440.75 | 36.30 |
| 155 | Gudivada Hemaltha | 7396804 | 001 | 80,533.50 | 13.30 |
| 156 | Kona Satya Suri Babu | 4879995 | 001 | 63,577.00 | 11.30 |
| 157 | Kundrapu Ramu Naidu | 7939602 | 001 | 9,74,067.00 | 160.80 |
| 158 | Majji Vasu | 4512950 | 001 | 79,680.00 | 15.00 |
| 159 | Masarapu Srinuvasu | 4999740 | 001 | 31,327.00 | 5.20 |
| 160 | Notla Kalyani | 5008965 | 001 | 1,36,091.00 | 22.80 |
| 161 | Palla Satyanarayana | 4997811 | 001 | 58,963.00 | 10.20 |
| 162 | Penumajji Parvathi | 4683397 | 001 | 98,529.00 | 16.40 |
| 163 | Sabbavarapu Suresh | 7369506 | 001 | 1,04,093.00 | 17.40 |
| 164 | Singampalli Rajeswari | 5009157 | 001 | 91,473.00 | 15.30 |
| | **RAVULAPALEM** | | | | |
| 165 | Anand Kumar Anipe | 7543612 | 001 | 67,137.00 | 11.20 |
| 166 | Angadi Raju | 4592498 | 001 | 1,09,403.00 | 22.40 |
| 167 | Gurivindala Nagadhar | 7450839 | 001 | 97,415.00 | 18.50 |
| 168 | Kantipudi Naresh | 7399560 | 002 | 3,80,307.75 | 62.90 |
| 169 | Koppineedi Selva Mani Veera Vardhan | 4828244 | 001 | 87,234.00 | 14.40 |
| 170 | Mulaganti Musaleswararao | 4511318 | 001 | 1,70,739.00 | 29.30 |
| 171 | Padala Srinivasa Reddy | 4881497 | 002 | 2,05,325.00 | 33.90 |
| 172 | Rani Sreedhar | 7761357 | 002 | 5,17,797.06 | 93.10 |
| 173 | Sanku Siva Ramakrishna | 5009303 | 001 | 53,913.00 | 9.00 |
| 174 | Seelam Suresh | 4996267 | 001 | 1,08,678.00 | 19.20 |
| 175 | Thotakura Satish | 5005899 | 001 | 1,90,912.00 | 32.10 |
| 176 | Tumu Srinivasu | 7651661 | 001 | 1,82,993.00 | 30.90 |
| 177 | Yepuri Swamiji | 7520291 | 001 | 42,595.00 | 7.40 |
| | **SUNKARAPALEM** | | | | |
| 178 | Bonthu Lova Kumari | 8197199 | 001 | 2,45,965.00 | 44.60 |
| 179 | Dunna Srinubabu | 7433550 | 001 | 44,782.50 | 8.50 |
| 180 | Koppisetti Satya Sri Rama Durgarao | 7973341 | 001 | 77,884.75 | 14.30 |
| 181 | Marri Bhagya Lakshmi | 7492496 | 001 | 55,792.00 | 9.30 |
| 182 | Peddireddy Rambabu Rambabu | 7555995 | 001 | 2,94,235.00 | 49.00 |
| 183 | Podugu Deepak Kumar | 7529028 | 001 | 1,40,731.39 | 27.00 |
| 184 | Ramanathi Devendra | 7786385 | 001 | 1,06,948.00 | 18.60 |
| | **SRIKAKULAM** | | | | |
| 185 | Atchuta Rao Parankusam | 4423028 | 001 | 1,10,974.00 | 18.50 |
| 186 | Batna Ramanamurthy | 4405942 | 001 | 82,590.00 | 13.80 |
| 187 | Gollangi Indumathi | 8213006 | 001 | 3,08,117.00 | 53.60 |
| 188 | Murapaka Giri | 4514216 | 001 | 1,44,801.00 | 27.50 |
| 189 | Neelapu Narisimhalu | 5010599 | 001 | 66,380.00 | 11.10 |
| 190 | Polaki Suresh | 7536754 | 001 | 1,14,360.00 | 21.00 |
| 191 | Savara Akkaraju | 5011004 | 001 | 55,065.00 | 10.60 |
| 192 | Savara Lingayya | 4507398 | 001 | 31,383.00 | 6.40 |
| 193 | Vibhuti Venkata Chandra Suribabu | 4832608 | 001 | 35,411.00 | 6.50 |
| | **ANNAVARAM** | | | | |
| 194 | Allu Siva | 8215312 | 001 | 1,54,170.00 | 26.30 |
| 195 | Ambujalapu Baburao | 4570935 | 001 | 1,81,172.83 | 30.70 |
| 196 | Arjampudi Srinivasu | 4374844 | 001 | 1,13,729.00 | 19.10 |
| 197 | Baluvu Malleswararao | 8213292 | 001 | 1,69,212.00 | 30.30 |
| 198 | Bommidi Kumari | 4773318 | 001 | 1,99,143.00 | 34.60 |
| 199 | Bommidi Prakashrao | 7689191 | 001 | 2,02,829.00 | 35.60 |
| 200 | Chillapalli Linganna | 4750435 | 001 | 1,38,327.23 | 27.40 |
| 201 | Chokka Divakar | 7910088 | 001 | 4,12,612.00 | 69.40 |
| 202 | Inakoti Kantham | 4590757 | 001 | 41,391.83 | 7.20 |
| 203 | Kakada Simhachalam | 8199638 | 001 | 38,071.50 | 6.40 |
| 204 | Kaluboina Venkatesh | 5001251 | 001 | 91,099.50 | 16.20 |
| 205 | Kollu Ganesh | 8212715 | 002 | 1,58,508.34 | 31.10 |
| 206 | Kolluri Srirama Chandramurthi | 8212281 | 001 | 89,793.00 | 15.30 |
| 207 | Kovvuri Rama Swamy Reddy | 4673028 | 001 | 66,681.50 | 11.60 |
| 208 | Maredupudi Lovaraju | 7826585 | 001 | 36,655.50 | 6.20 |
| 209 | Marukurthi Chinnakonda | 8200435 | 001 | 8,57,380.00 | 149.10 |
| 210 | Marukurthi Srinu | 7671594 | 001 | 4,04,052.00 | 70.30 |
| 211 | Nemala Appalaraju | 4831884 | 001 | 2,60,450.00 | 45.40 |
| 212 | Pandi Sekhar | 5008011 | 001 | 88,363.00 | 14.90 |
| 213 | Peketi Nanaji | 8161888 | 001 | 1,87,699.50 | 35.10 |
| 214 | Pulugu Srinu | 7609638 | 001 | 1,38,779.50 | 23.50 |
| 215 | Puvvala Devi | 4830015 | 001 | 1,30,111.50 | 22.20 |
| 216 | Thangeti Ravindra | 7476314 | 002 | 3,87,666.00 | 66.20 |
| 217 | Thatiparthi Prasad | 4588483 | 001 | 47,227.00 | 11.60 |
| 218 | Thota Venkata Satyanarayana | 4542748 | 001 | 60,540.23 | 10.10 |
| 219 | Turubilli John | 8207548 | 001 | 2,54,189.50 | 43.70 |
| 220 | Ullingala Prasad | 4999126 | 001 | 46,165.00 | 9.20 |
| 221 | Undrasapu Lakshmi | 4587718 | 001 | 32,511.00 | 7.30 |
| 222 | Yanamandra Venkata Poorna Nanda Sarma | 4499523 | 001 | 55,387.00 | 9.60 |
| 223 | Yeleti Srinivas | 7939006 | 001 | 1,72,817.00 | 30.40 |
| | **KOTHAPETA** | | | | |
| 224 | Bandi Keerthi | 7421484 | 001 | 68,995.50 | 11.50 |
| 225 | Bandi Rajeev Babu | 8214101 | 001 | 93,404.50 | 15.60 |
| 226 | Beera Bheeesh | 4822935 | 001 | 45,106.00 | 7.50 |
| 227 | Bhimuni Seetha Maha Lakshm | 8214009 | 001 | 1,35,340.75 | 23.80 |
| 228 | Bobbili Kumara Satya Durga Vara Prasad | 7493672 | 001 | 1,46,171.00 | 24.50 |
| 229 | Gandham Srinivasarao | 7674729 | 001 | 48,355.73 | 8.00 |
| 230 | Golakoti Srinivasa Rao | 4605510 | 001 | 1,65,083.00 | 28.40 |
| 231 | Guttula Sai Naga Teja | 8202533 | 002 | 3,78,702.00 | 65.10 |
| 232 | Kadali Durgarao | 7607995 | 001 | 6,98,591.00 | 116.70 |
| 233 | Kandregula Satya Varaprasad | 4645116 | 001 | 1,03,955.00 | 17.80 |
| 234 | Kommi Reddy Nagendra Babu | 7796571 | 001 | 1,47,398.00 | 24.50 |
| 235 | Kudipudi Satyanaga Prasad | 4800497 | 001 | 44,262.00 | 7.40 |
| 236 | Lanka Durga Prasad | 4849324 | 001 | 1,17,815.00 | 20.00 |
| 237 | Pati Anjani Surya Naga Teja | 8140655 | 001 | 85,558.00 | 14.70 |
| 238 | Pilla Satya Sumitradevi | 8196229 | 001 | 41,814.00 | 7.00 |
| 239 | Pulidindi Sriramulu | 4995126 | 001 | 80,354.50 | 13.80 |
| 240 | S M Karthik Rayudu | 7480100 | 001 | 1,23,653.00 | 21.20 |
| 241 | Seelam Nagarjuna | 4572861 | 001 | 67,419.00 | 11.30 |
| 242 | Singamsetti Dharmajaya | 4870025 | 001 | 90,498.00 | 15.60 |
| 243 | Yanamadala Naga Lakshmi | 8204914 | 001 | 45,741.00 | 7.60 |
| | **ANAPARTHI** | | | | |
| 244 | Anga Paiditall | 4515085 | 001 | 27,311.00 | 5.70 |
| 245 | Bokka Siva Sankar | 4864864 | 001 | 1,08,141.00 | 18.60 |
| 246 | Chinnamsetti Naga Siva Sankar | 4452452 | 001 | 4,39,468.00 | 75.00 |
| 247 | Dasari Satish | 4568410 | 001 | 42,824.00 | 7.40 |
| 248 | Ganguluri Bharathi | 5004724 | 001 | 88,325.00 | 14.90 |
| 249 | Guraja Narayanamurthy | 7657458 | 001 | 28,278.00 | 4.80 |
| 250 | Kattunga Hima Bindu | 5010098 | 001 | 73,919.00 | 12.40 |
| 251 | Marella Bujji | 4550639 | 002 | 1,36,529.00 | 22.90 |
| 252 | Peruri Ammanna Rao | 4390308 | 001 | 38,916.00 | 6.50 |
| 253 | Sathi Pratap Bala Manikanta Reddy | 7461954 | 002 | 7,78,881.00 | 136.00 |
| 254 | Tekimudi Srinu | 4888043 | 001 | 33,294.50 | 5.50 |
| | **JAGGAMPETA** | | | | |
| 255 | Bondu Arun Kumar | 4632860 | 001 | 54,462.00 | 9.40 |
| 256 | Chikkam Durga | 7461514 | 001 | 35,965.00 | 6.50 |
| 257 | Ghanta Srinivasu | 4896448 | 001 | 1,86,500.00 | 31.80 |
| 258 | Kalidindi Nagababu | 4524060 | 001 | 37,186.00 | 6.40 |
| 259 | Koppana Parvathi | 4511034 | 001 | 1,36,441.00 | 25.80 |
| 260 | Koppisetty Lakshmi Durga | 4868760 | 001 | 1,19,210.73 | 20.00 |
| 261 | Koppisetty Sivasankar | 7678143 | 001 | 1,81,969.00 | 31.00 |
| 262 | Korla Sriramulu | 4458680 | 001 | 40,913.91 | 6.80 |
| 263 | Martuarthe Venkka | 4717306 | 001 | 69,384.00 | 12.30 |
| 264 | Mondi Srinuvasu | 4488663 | 001 | 66,497.00 | 11.50 |
| 265 | Murari Nagamani | 7456632 | 001 | 51,404.00 | 8.80 |
| 266 | Padala Sreenu Babu | 4839433 | 001 | 49,091.00 | 8.20 |
| 267 | Pandi Surya Sivaram | 7552235 | 001 | 6,18,045.00 | 105.00 |
| 268 | Thurala Rajesh | 8189080 | 001 | 1,35,889.00 | 23.50 |
| | **TANUKU** | | | | |
| 269 | Atyam Venkateswara Rao | 5001753 | 001 | 32,821.50 | 5.50 |
| 270 | Godi Naga Raju Naga Raju | 4999786 | 001 | 85,926.00 | 14.30 |
| 271 | Golla Dhanaraju | 7663559 | 001 | 1,29,203.00 | 22.30 |
| 272 | Kadamachill Syamala | 4991938 | 002 | 3,16,526.00 | 54.30 |
| 273 | Karumanchi Babu | 5009473 | 001 | 1,08,879.00 | 28.00 |
| 274 | Karumuri Venkata Subbarao | 8210546 | 001 | 1,69,046.00 | 28.20 |
| 275 | Naraharisetti Tambayya | 5000332 | 001 | 70,943.00 | 11.80 |
| 276 | Pappula Venkata Lakshmi | 4992665 | 001 | 54,820.00 | 9.40 |
| 277 | Puchchakayala Akhila | 8204629 | 001 | 4,11,832.00 | 68.50 |
| 278 | Puvvala Lakshmi Maheswari | 8209579 | 001 | 92,968.00 | 15.50 |
| 279 | Torlapati Rajamouli | 4996556 | 001 | 1,40,552.00 | 25.50 |
| 280 | Vankayala Venkata Krishna | 4998817 | 001 | 2,18,560.00 | 36.40 |
| 281 | Velagapalli Pothuraju | 4979428 | 001 | 95,521.00 | 17.60 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**ANDHRA PRADESH | 27.07.2025** — **Sd/- Authorized Officer, CSB Bank**

## రుద్రవరం మహేష్ కు నివాళు లర్పించిన సిపిఎం నాయకులు

చిట్యాల జూలై 26(సాక్ష్యం): శివనేనిగూడెం గ్రామ సిపిఎం పార్టీ సభ్యులు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు కా, రుద్రవరం మహేష్ (48) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,



అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం నాడు మహేష్ మృతి చెందినట్లు తెలిసి, వారు శివనేనిగూడెం లోని ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ మరణం సిపిఎం పార్టీకే కాకుండా భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటని అన్నారు. మహేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు గుండాల యాదయ్య,చొప్పరి లింగయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకరయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- **కైతాపురం వద్ద అదుపుతప్పి లారీ ఢీకొన్న స్కార్పియో కారు**
- **అక్కడికక్కడే ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు డిఎస్పీ లు దుర్మరణం**
- **అడిషనల్ ఎస్పీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు**

చౌటుప్పల్ జూలై 26 (సాక్ష్యం ) హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున చౌటుప్పల్ మండలం





కైతాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఏపీకి చెందిన పోలీసులు ప్రయాణిస్తున్న స్కార్పియో వాహనం అదుపుతప్పి డివైడర్ పై నుండి దాటుకుని విజయవాడ వైపు వెళుతున్న లారీని ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో డిఎస్పిలు చక్రధర్ రావు, శాంతారావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కారు డ్రైవర్ నర్సింగరావు కు తీవ్ర గాయాలు కావడం తో చికిత్స నిమిత్తం హుటాహుటిన హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఏపీకి చెందిన పోలీస్ అధికారులు మృతులిద్దరూ ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఒక కేసు విషయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తుండగా మార్గ మధ్యలో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. ఈ దుర్ఘటనపై ఏపీ హెూం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## యూరియాను కృత్రిమ కొరత సృష్టించరాదు

ఖానాపురం జులై26 (సాక్ష్యం న్యూస్ ) : యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఖానాపురం మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య ,తహశీల్ధార్ నంగునూరి రమేష్ అన్నారు. ఖానాపురం సోసైటీ పరిధిలోని రాగంపేటలోని ఎరువుల బ్రాంచిని అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్థుత ఖరీఫ్ పంట కాలానికి రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ యూరియాను కృత్రిమ కొరత సృష్టించరాదని హెచ్చరించారు. గరిష్ట అమ్మకపు ధరను మించి అమ్మ రాదని, ఈ పాసుల యంత్రాల ద్వారా మాత్రమే అమ్మాలని అమ్మకపు ఇన్చార్జికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ , ఎఈఓ ఆశాదీప్ తదితరులు పాల్గోన్నారు.



# యూరియాను వ్యవసాయేతర పనులకు వాడితే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### యాడ్ బ్లూ డి ఈ ఎఫ్ సెల్ కౌంటర్ తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పీ

### యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై తనిఖీ: ఎస్పీ శరత్ చంద్ర పవర్

చిట్యాల జూలై 26(సాక్ష్యం): సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ లు హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా,హైదరాబాద్–విజయవాడ రహదారిపై చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం వద్ద ఉన్న యాడ్ బ్లూ,డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేసి మాట్లాడారు. సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని,అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని,ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై






పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా,సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్,ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, ఆర్ఐ జానీ షరీఫ్ తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మల గీతంబ


ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : మత్తు పదార్థాలకు బానిసలై, మానసికంగా ఇబ్బందులు పడుతున్న వారు డి అడిక్షన్ సెంటర్ కు స్వచ్ఛందంగా వచ్చి విముక్తి కావాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మల గీతంబ అన్నారు. వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ లోని డి అడిక్షన్ సెంటర్ ఓ. పి. విభాగంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను శనివారం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మలా గీతాంబ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "సమాజంలోని పేదలు వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఉద్దేశించబడ్డాయి అని తెలిపారు. ఈ సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ వై. సిందూజ ప్రజలకు న్యాయ సేవలను అందించడంతో పాటు, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారితో, వారి స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో మాట్లాడటం, కౌన్సెలింగ్ తదితర ప్రత్యామ్నాయ కార్యకలాపాలను



చేపట్టడం జరుగుతుంది, తద్వారా మత్తు పదార్థాల బారిన పడిన ప్రజలు కొంతమేరకైనా మారాలని కోరారు. న్యాయ సలహా, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్‌లను రూపొందించడంలో సహాయం చేయడం లీగల్ ఎయిడ్ క్లినిక్ యొక్క బాధ్యత అని తెలిపారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ కేవలం ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉ ంటుందని, ఎటువంటి సమస్యలనైనా ఈ క్లినిక్ లో తెలియపరిచి, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయి కుమార్, ఎం.జీ.ఎం. సూపరింటెండెంట్ కిషోర్, సైకియాట్రి హెచ్.ఓ.డి. శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ అశ్విన్, సైకియాట్రి ఫ్యాకల్టీ మురళీకృష్ణ, చిన్నికృష్ణ, పారాలిగల్ వాలంటీర్ వై.సింధుజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి సన్మానించిన ముస్లిం మైనారిటీలు

నారాయణఖేడ్ జూలై 26( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినందుకు శనివారం ముస్లిం



సోదరులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో పులమాలతో సన్మానించారు. పట్టణంలోని స్మశాన వాటిక, షాదీఖానా, ఈద్గా వంటి ముస్లిం మైనారిటీల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తహేర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, మైనోద్దీన్ ఖురేషి, యాదుల్ ఖురేషి, ఘఫ్ఫార్, గౌస్ చిష్తీ, వజీద్, రషీద్, యూసుఫ్, షరీఫ్ తదితర ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే మార్గం

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

వరంగల్, జులై 26 (సాక్ష్యం న్యూస్ ): కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరల భారం విపరీతంగా తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుంటే మాత్రం నానా బీభత్సం చేస్తూ నిర్బంధం




పాలకుల దోపిడీ విధానాలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయన్ని చూపిస్తాయని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రజా ఉద్యమాల నిర్మించాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం కామ్రేడ్ ఎగ్గేని మల్లిఖార్జున్, ఐతం నాగేష్, మలోత్ ప్రత్యూష అధ్యక్ష వర్గంగా కరీమాబాద్ మున్నూరు కాపు సంఘం భవన్ లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలను కొనసాగిస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తున్నారని ఈ క్రమంలో పేద పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు. ప్రజల మధ్యన ఐక్యత లేకుండా కుల మత ప్రాంత విభేదాలతో రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ పాలన కొనసాగుతున్నదని నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలను ఐక్యంగా నడిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు ఆ దిశలో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయని గత ప్రస్తుత పాలకులు హామీలకే పరిమితం అవుతూ జిల్లా అభివృద్ధిని విస్మరించారని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకోకుండా పేదలు ప్రయోగిస్తున్నారని రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను తీర్చి దిద్దుతామని గొప్పలు చెప్పి ఆచరణలో ప్రచార అర్భటం తప్ప చేసింది శూన్యమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటును ఇస్తాయని అన్నారు. అనంతరం పార్టీ నగర నిర్మాణం ప్రజా పోరాటాలపై కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ రిపోర్టు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ మంద రవి కన్నం వెంకన్న వంగల రాగసుధ మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి పరిమళ గోవర్ధన్ రాజు మాలోతూ ప్రత్యూష తాటికాయల రత్నం మాలి ప్రభాకర్ మహమ్మద్ ఇస్మాయిల్ నరసయ్య దాసు రవి రాజేందర్ యాదగిరి మాధవి స్వప్న లతోపాటు నగరంలోని ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురున్నటువంటి

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 26 జూలై: ఎక్కువ వర్షాలు కురిసిన క్షేత్రాల నుండి పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుంది రాబోవు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని మరియు పై పాటుగా వేసేటువంటి ఎరువులను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిందిగా కోరడం జరుగుతుంది. ముఖ్యంగా భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురుగునీరు త్వరగా పోయే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలి వరి పంటలో నీటిముంపు గురి అయిన మడుల నుండి నీటిని వెంటనే తీసి మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు



వేసుకోవడానికి ప్రణాళిక చేసుకోవాలి. ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షసూచన ఉందనేపద్యంలో రైతులు విద్యుత్ స్తంభాలను గాని విద్యుత్ తీగలను గాని చూసుకొని పొలాల్లో తిరగాలని మోటర్ స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అదేవిధంగా చెట్ల కింద నిలబడరాదు మరియు పశువులు మేకలు గొర్రెలను చెట్ల కింద ఉంచరాదు ముఖ్యంగా వర్షాలు ఎక్కువ కురిసిన నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల నుండి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

## సిపిఐ4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

చౌటుప్పల్ జులై 26 (సాక్ష్యం )

జూలై 29 వ తేదీన వలిగొండ లో నిర్వహించే యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ 4వ మహాసభను జయప్రదం చేయాలని, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య అన్నారు. శనివారం



చౌటుప్పల్ మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం కోసం సిపిఐ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే%శీ%దుకు ప్రభుత్వాలు కృషిచేయాలనీ అన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లని పూర్తిచేయాలనీ, అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పతకాలు అందేలా చేయాలని, పైరవీలు లేని పాలనను అందించాలని కోరారు. జిల్లా సమగ్రభివృద్ధి కోసం,ప్రజా పోరాటాల రూపకల్పనకు జిల్లా మహాసభ లో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని,ఈ మహాసభ కు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్రను సత్కరించించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

హైదరాబాద్,జులై 26 (సాక్ష్యం )

హైదరాబాద్ మహనగరంలోని మాదాపూర్ లో గల చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ



ఆధ్వర్యములో ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతొ మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సందర్శించారు ఈ సందర్భంగా నన్నుట రాజేశ్వర్ గంగపుత్రకు పుష్ప గుచ్ఛము అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రాజేశ్వర్ గంగపుత్ర మీనం పేరుతో మత్య సంపద వృత్తి పై సొంతంగా సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమంటూ చిత్రకారుడు తన చిన్ననాటి సాంప్రదాయ మత్యకార గంగపుత్ర మహిళలు చేపల చెరువు వద్ద తాగు నీటి కోసం బిదెలతో వచ్చి ముచ్చట్లు పెడుతున్న చేపల అమ్మకాల కళాఖండాలను అతడి చిత్ర కళా నైపుణ్యానికి ప్రతీకలని కొనియాడుతు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర లాంటి నిరుపేద చిత్రకారులను రాష్ట కేంద్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపు అవకాశాలు కల్పించి భాష సాంస్కృతిక పర్యాటక శాఖల ద్వార చిత్రకారులకు ప్రోత్యాహం అందించాలన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేథోశక్తిని పెంచుతుంది

ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ

మెట్ పల్లి( సాక్ష్యం న్యూస్):

పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేథోశక్తిని పెంచుతుంది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ అన్నారు. మెట్ పల్లి ఐసిడిఎస్ ఆఫీస్ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని కాశీ భాగ్ అంగన్వాడి సెంటర్ లో కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి టీచర్ అనురాధ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నీలం రంగును పరిచయం చేయడం జరిగింది. సూపర్వైజర్ ప్రతిభ మాట్లాడుతూ ఈ విధంగా కలర్లను వస్తువులతో ఆకట్టుకునేలా చేసి బోధిస్తే పిల్లల మేథోశక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి కార్యకర్త అనురాధ, ఆయా స్వరూప,తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

### రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ ,వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి



వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించార్సు.భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి గారు సూచించారు.

ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విధ్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.నాగరాజు, శ్రీ గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ), 26 జులై:

భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులు ఆదేశించారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులతో వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉ ంచడం సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాజు వేలు బ్రిడ్జెస్ , పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పురాతన ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాల ద్వారా



చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంత ఇండ్లను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలని, జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదన్నారు.జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొని పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలన్నారు. దీనివలన యూరియా కొరత అనేది ఏర్పడదని వివరించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉ ంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు చెరువులను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేయాలన్నారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ప్రత్యేక అధికారి శరత్ నర్సాపూర్ రాయలాపూర్ చెరువును పరిశీలించి వరద ఉధృతి పై ఆరా తీశారు. శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# భారీ వర్షాలు వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ), 26 జులై:

భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులు ఆదేశించారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులతో వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉ ంచడం సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాజు వేలు బ్రిడ్జెస్ , పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పురాతన ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంత ఇండ్లను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలని, జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదన్నారు.జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొని పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలన్నారు. దీనివలన యూరియా కొరత అనేది ఏర్పడదని వివరించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉ ంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు చెరువులను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేయాలన్నారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా





ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ప్రత్యేక అధికారి శరత్ నర్సాపూర్ రాయలాపూర్ చెరువును పరిశీలించి వరద ఉ ధృతి పై ఆరా తీశారు. శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉ ంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

**6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు**

**ఎంపీ వల్లభనేని బాలసారి బాలశౌరి వెల్లడి**

మచిలీపట్నం,జూలై26(సాక్ష్యం): బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసారి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసారి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసారి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసారి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసారి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు- పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు- ఎంపీ బాలసారి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి -ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసారి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసారి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసారికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసారి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లపై బోధనేతర బాధ్యతలు

**పనికిరాని కారర్యక్రమాలతో నెత్తిన భారం**

**యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన**

చిత్తూరు,జూలై26(సాక్ష్యం):
రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు.

బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రె÷-రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టమని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

**వైకాపా హయాంలో భయంతో బతికారు**

**మంత్రి కొల్లు రవీంద్ర**

విజయవాడ,జూలై26(సాక్ష్యం): రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు- పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు- వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సీఎం దృష్టి

**పెట్టుబడులు లక్ష్యంగా సింగపూర్‌కు చంద్రబాబు**

**వివిధ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు**

**ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటన**

**హాజరు కానున్న 1,500 మంది ప్రతినిధులు**

అమరావతి,జూలై26(సాక్ష్యం):
రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టు-బడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించ నున్నారు. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఫీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు- సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహ వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు-



మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టు-బడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ- ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు- వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన -4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ- కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ- కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మద్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమి-టె-డ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టు-బడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమిషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గొనున్నారు. పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. స్టసైనలబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గొనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టు-వాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారుల తో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ ముమ్యంత్రి పాల్గొంటారు. ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్‌ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ- కానుంది. ఐటీ-, ఫిన్ -టె-క్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ- కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిటు-÷-సయి బ్యాంక్, -టె-మసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు- స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీ-లు, 14 వన్-టు--వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ-, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్-టె-క్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

# రైతు సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

**పొగాకు పంటలకు పడిపోయిన ధరలు**

**ఎరువుల సరఫరాలో పూర్తి నిర్లక్ష్యం**

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి**

కర్నూలు,జూలై26(సాక్ష్యం):
రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం బాగా రేటు- పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మల్లారని చెప్పారు. అయితే ఈ సంవత్సరం అత్యధికంగా రైతులు పొగాకు పంట సాగు చేయడం వలన కంపెనీ వారు రేటు- పూర్తిగా దిగ్గోచారని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 వేల రూపాయలు గతంలో రేటు- ఉండగా ఈ సంవత్సరం 15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా 5000, 4000 ,6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు చాలామంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం పై విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదని ఆయన ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. అక్కడక్కడ కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేయడం జరిగినది .కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారని వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయక పోవడం దుర్మార్గమని ఇప్పటి-కై-నా మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు-చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు లేక ధరలు లేక ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. యూరియా రైతులకు అవసరమైనంత అందించడంలో విఫలమైందని రైతులకు అవసరమైనటు-వంటి డి ఏ పి, యూరియా అందజేయాలని, అవసరంలేని ఎరువులు అంట కట్టకూడదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యపై సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలపైన పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పండిన పొగాకుపంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తుందని, కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, ప్రైవేటు- వ్యక్తులను పంపించి 1000 2000 ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ సమస్యపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందుకున్న పాణ్యం ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఇంతవరకు పొగాకు రైతుల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.

ఇదే సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని వెళ్లగా రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారని ఎక్కువసేపు నిలబడితే మక్కిలు ఇరుగుతాయని అని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా అని అన్నారు.రైతు సంఘం కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోవడానికి పోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగిందని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కర్నూలు కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల్లో పంటను సాగు చేశారని మంచి పంట వచ్చినప్పటికి అమ్ముడు పోక పోవడం వల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అనేక రకాలుగా ఇప్పటికే ఆందోళనలు చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు రైతుల దగ్గరనే పొగాకు మిగిలి ఉన్నది రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు కేంద్రం ఏర్పాటు- చేసి పూర్తిగా కొనుగోలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్ దృష్టికి మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిస్తున్నది. కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# మహిళల స్వావలంబన లక్ష్యంగా కృషి

**ఆర్థికంగా వారిని బోపేతం చేసేందుకు చర్యలు**

**తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్**

విజయవాడ,జూలై26(సాక్ష్యం):
రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీ-న్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు-చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీ-న్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీ-న్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు-మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీ-న్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీ-న్ల మాదిరిగా తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75శాతం డ్వాక్రా మహిళలు, 25శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు- చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీ-న్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కష్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీ-న్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు- చేస్తారన్నారు. సారా ప్రాజెక్స్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాథ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీ-న్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీ-న్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీ-న్లలో రకరకాల ఫుడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయ

## స్వర్ణాంధ్ర సాకారం దిశగా ప్రయాణం

**శిశు వికాస కీలక ప్రగతి సూచికలు**

**స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,జూలై26(సాక్ష్యం): స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భావితరాలను మీ చేతిలో పెట్టామని.. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక-మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్షయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని.. 2023-24 నుంచి 2024-25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు- ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటు-చేసిన చైల్డ్ వెల్ఫేర్ ప్రొ-టె-క్షన్ కమిటీ-లు క్రియాశీలంగా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొ-టె-క్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడంలోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్‌మెంట్ సూపరిం-టె-ండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- చైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు

– అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్





**కోదాడ జులై 26 (సాక్ష్యం)** విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న తమలపాకుల సైదులు



**కోదాడ జులై 26 (సాక్ష్యం)** కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్ వరించింది. కాగా ఈరోజు శనివారం హైదరాబాదులో జరిగిన త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గతంలో సూక్ష్మ కళారూపాలు 501 బియ్యపు గింజలపై ఎనిమిది భాషల జాతీయ గీతం రాయడం జరిగిందని 13 మిల్లిలా చెస్ బోర్డు విత్ కాయిన్స్ వంటి ఎన్నో కళారూపాలు తాను తయారు చేసినందుకు గుర్తింపుగా తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తమలపాకుల సైదులకు అవార్డు రావడం పట్ల పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలలో ఘనంగా ఎల్లో డే నిర్వహణ



**చిట్యాల జులై 26 (సాక్ష్యం)** చిట్యాల మండలం నేరడ గ్రామంలో నాలుగో శనివారము నో బ్యాగ్ డే సందర్భంగా ఎల్లో డే ను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి సైదా నాయక్ పాల్గొని విద్యార్థుల ప్రోగ్రెస్ ను క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేయడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. తదనంతరం గ్రామానికి చెందిన జంపాల గోపాల్ ఆయన తండ్రి హనుమంతు జ్ఞాపకార్థం విద్యార్థినీ విద్యార్థులకు టైలు బెల్టులు బహుమతులుగా ఇవ్వడం జరిగింది.అలాగే ఉపాధ్యాయులు రంగా రామలింగయ్య పాఠశాలకు ఎల్ఈడి టీవీ ని బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లం నాగరాజు,పి హేమలత,రంగా రామలింగయ్య,పోషం లింగస్వామి,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనుల బోనాల జాతరకు అధిక సంఖ్యలో తరలి రావాలి



**చిట్యాల జూలై 26(సాక్ష్యం)** నల్లగొండ జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే కుమ్మర్ల శ్రావణ మాసం తోలి బోనాల జాతర కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం, పెద్దకాపర్తి, అరేగూడెం, చిన్నకపర్తి, ఉరుమడ్ల గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనాల జాతర కో కన్వీనర్ తడూరి చంద్రం, తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్, అరెగూడెం మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, చిట్యాల మండల యువజన అధ్యక్షుడు పాకాల దినేష్, పెద్ద కాపర్తి, నీలకంఠం కృష్ణయ్య, నిలకంఠం లింగస్వామి, ఆరెగూడెం, ఆరూరి మత్స్యగిరి, శ్రీను, ఆరూరి నరసింహ, శంకరయ్య, చంద్రయ్య, లింగయ్య, నరేందర్, ఉరుమడ్ల, పాకాల సత్యనారాయణ, పాకాల అయిలయ్య, పాకాల మల్లేష్, పాకాల యాదయ్య, పాకాల శంకరయ్య, పాకాల వినోద్, పాకాల మధు, పాకాల రాకేష్, పాకాల విష్వతేజ, చిన్న కాపర్తి, పాకాల కిరణ్, సోమయ్య, యాదయ్య, నవీన్, లచ్చయ్య, లక్ష్మమ్మ, అండాలు, నాగరాజు, చంద్రయ్య, మధు కుమార్, నవీన్ కుమార్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**చిట్యాల జూలై 26(సాక్ష్యం)** బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, నకరికల్లు అసెంబ్లీ ఇంచార్జ్ మొగులయ్య పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహలింగం,రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్,మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్,బిజెపి జిల్లా కార్యదర్శి,బొడిగ అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ళ శ్రీను, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, మురళి, కంభంపాటి సతీష్,పాలకూరి వెంకటేష్, తీగల శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీని సత్యంను మర్యాదపూర్వకంగా కలిసిన మేడి హరికృష్ణ



**చిట్యాల జూలై 26(సాక్ష్యం)** ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ శనివారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లిక%శీ%టి సత్య%శీ%ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసరా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న వినుత్న సేవా కార్యక్రమాల వివరాలను హరికృష్ణ ఎమ్మెల్సీకి వివరించారు. సామాజిక సేవా రంగంలో ఆసర సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయ%శీ% అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లా చారి, నందిపాటి హరీష్, నర్రా ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన అంజి యాదవ్



**కోదాడ, జులై 26( సాక్ష్యం) :** మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు సురేంద్రబాబు అమ్మ ఇటు వలె అనారోగ్య కారణంతో చనిపోయినది.ఆదివారం దశ దిన కర్మ ఉండటంతో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లేబోయిన అంజి యాదవ్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు, జిల్లా కార్యవర్గ సభ్యుల ఎరగని రాధాకృష్ణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి శెట్టి కిరణ్ కుమార్, మండల కోశాధికారి మండల ఉపాధ్యక్షులు భూమా శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శరి రెడ్డి, బూత్ అధ్యక్షులు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేసిన కేజీఎఫ్ యూత్



**ఖానాపురం జులై26 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని మనుబోతుల గడ్డ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలకు కాకతీయ గ్లోరియస్ ఫ్యూచర్ యూత్ అసోసియేషన్ (కేజీఎఫ్ యూత్) ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని అందజేశారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి కేజీఎఫ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రినీ పాఠశాలకు అందజేయడం జరిగిందని యూత్ అధ్యక్షులు పురుషోత్తం యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, అధ్యాపక బృందం, యూత్ అధ్యక్షులు పురుషోత్తం యాదవ్, ఉపాధ్యక్షులు మర్రి ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ 26 వ వార్షికోత్సవం సందర్బంగా రక్తదాన శిబిరం ఎర్పాటు



**నారాయణఖేడ్ జూలై 26( సాక్ష్యం న్యూస్)** కార్గిల్ విజయ్ దివస్ 26వ వార్షికోత్సవం సందర్భంగా దేశం కోసం అసువులు బాసిన మన వీర జవానుల యాదిలో దేశ సరిహద్దులో మన కోసం పోరాటం చేసే సైనికుల స్ఫూర్తితోరాయిపల్లి గ్రామంలో మొదటిసారిగా యూత్ ఫర్ హ్యూమానిటీ – రైపల్లి యువత ఆధ్వర్యంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సహకారం తో కార్గిల్ విజయ్ దివస్‌లి ను పురస్కరించుకొని జూలై26 న ఏర్పాటు రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజాహెద్ చిస్తీ మాట్లాడుతు హృదయ సంబంధిత సమస్యల నివారణకు,కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంటుందని, కార్యక్రమాన్ని నిర్వహించిన యూత్ ఫర్ హ్యూమానిటీ స్వచ్ఛంద సభ్యులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో, సామజిక కార్యకర్త ఓం ప్రకాష్, రాయిపల్లి, యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు అజహార్, అసద్,సలీం పటేల్, భవిష్యత్ భారత్ ప్రతినిధులు విజయ్ కుమార్,జహంగీర్,, బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్, జగన్, స్టాఫ్ నర్స్ లత తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్ సౌజన్యకు గణిత విభాగంలో డాక్టరేట్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** మహబూబాబాద్ మోడల్ స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు మారపాగ సౌజన్య పి.జి.టి ( గణితం) గీతం యూనివర్సిటీ విశాఖపట్నం గణితం విభాగంలో డాక్టరేట్ సాధించారు. డాక్టర్ ఎం ఎం సందీప్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో ఎఫిషియన్ట్ మల్టీ పాయింట్ ఇటరాక్టివ్ మెథడ్స్ ఫర్ ఎనలైజింగ్ ద సొల్యూషన్ టు నాన్ లినియర్ ఈక్వేషన్ అండ్ దేర్ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సౌజన్య సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన గీతం యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఎంపీ. భరత్ విశాఖపట్నం, వైస్ ఛాన్సర్ నవీద్ నారాయణ చేతుల మీదుగా సౌజన్యకు పిహెచ్ డి పట్టాను ప్రధానం చేశారు. ఈసందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు.

## బీ..కేర్ ఫుల్.. మరో మూడురోజులు భారీవర్షాలు కురిసే అవకాశం

– వాతావరణశాఖ వారి సమాచారం



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 26 జులై** మెదక్ జిల్లా వ్యాప్తంగా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి నష్టము, ఈసుమంత కష్టము రాకుండా చూసుకోవాలని సూచించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు. పలువురు అధికారులతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అన్ని మండలాల నాయకులు పెద్దలు ఎక్కడ ఏ ప్రాబ్లం వచ్చిన వెంటనే ముందుండాలి ప్రాబ్లం క్లియర్ చేయండి కరెంట్ స్తంభాలు పట్టుకోరాదు వాటి కింద ఉండరాదు చెట్ల కింద ఉండరాదు మండలం మెదక్ నుంచి ఫోన్ లో మాట్లాడి ముందస్తు చర్యలపై పలుసూచనలు చేసిన, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని, అవసరంలేని ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు కూడా వ్యాపించే సమయం కాబట్టి, పరిసరాల పారిశుధ్యం, నీటి పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత వంటి వాటిని ఖచ్చితంగా పాటించాలని ప్రజలకు సూచించారు.

# ప్రభుత్వ పాఠశాల చర్చిలో కొనసాగింపుకు వైసీపే కారణం..?

– గడిచిన ఐదేళ్లలో చర్చిలో ప్రభుత్వ పాఠశాల నిర్వహణ..? – సభ్య సమాజం సిగ్గుపడాలి..! ప్రభుత్వ పాఠశాలకు స్థలం లేదంటే..?

– ప్రభుత్వ పాలకులలో చిత్తశుద్ధి లోపించింది: రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్

– తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి, రాజీనామా చేయాలి: పిఎ యఫ్ డిమాండ్





**బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ప్రకాశంజిల్లా తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు పంచాయితీలోని లింగారెడ్డి కాలనీలో గత ఐదేళ్ల నుంచి చర్చిలోనే బడిని కొనసాగిస్తున్నారు.లింగారెడ్డి కాలనీకి 2017లో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను మంజూరు చేసింది. రెండేళ్లపాటు ఒక అద్దె గదిలో పాఠశాలను నిర్వహించి తర్వాత పాఠశాల యాజమాన్యం చర్చిలో పాఠశాలను నిర్వహిస్తునారు.గత ఐదేళ్ల నుంచి చర్చిలోనే విద్యాబోధనను నిర్వహిస్తున్నారు ఉపాధ్యాయులు.ఈ నేపథ్యంలో భాగంగానే శనివారం నాడు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " స్పందించి తన బృందంతో స్వయంగా వెళ్లి పరిశీలించి అనంతరం తర్లుపాడు మండలం మెజిస్ట్రేట్ కు, మార్కాపురం సబ్ కలెక్టర్ లను కలిసి చర్చిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలకు తక్షణమే శాశ్వత భవనం నిర్మాణాన్ని చేపట్టాలాన్ని, లేకుంటే ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ వెంటనే రాజీనామా ప్రకటించాలంటూ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పి.ఎ.ఎఫ్ బృంద సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టార్లను, దవఖాన రికార్డులను పరిశీలించారు. దవాఖానకు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, మందుల నిల్వ గదిని తనిఖీ చేసి కాలం చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై స్థానిక వైధ్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆకస్మిక సందర్శనలో మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు: కల్లూరి హనుమంతరావు

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు. గత ఐదారు సంవత్సరాలుగా హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అనిఅందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇల్లులేని నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇల్లు



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 26:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని నిరుపేదలకు వరం లాంటిదని రెండో వాడు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ సంగీత అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోనే రెండో వార్డ్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం చాలా మంది గూడు లేని నిరుపేదలకు ఒక నీడ నిచ్చ గూడు లాంటిదని అన్నారు. గతములో కాంగ్రెస్ ప్రభుత్వ హయములో పేదలకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లే ఇప్పటికీ కనపడుతున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మళ్ళీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఐదు లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నది. ఈ పథకం ఇల్లు లేని నిరుపేదలకు కొండంత అండ, నీడ. ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ వినయ్ రెడ్డి అన్న కృషి వల్ల చాలా మంది ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని సంగీతా ఖాందేష్ అన్నారు. పట్టణములోని జిరాయత్ నగర్ లో ఇల్లు లేని చౌల్ విజయ గారికి ఇందిరమ్మ లోను మంజూరు పత్రాలను అందించి ఈరోజు ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మున్సిపల్ వార్డు ఆఫీసర్ చక్రధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## శివంపేట ప్రభుత్వ కళాశాలకు శుద్ధి జల కేంద్రం ప్రారంభం

నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, పి నవీన్ గుప్త





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విద్య పట్ల ఆయన ఉన్న శ్రద్ధ సక్తులే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేట జూనియర్ కళాశాలలో ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధ ఆసక్తులతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడంతో పాటు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినీలు రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా కళాశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని రాజిరెడ్డి పేర్కొనగా, అలాగే విద్యార్థినీ లకు తన సొంత నిధుల నుండి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మరుగుదొడ్లు నిర్మాణం చేస్తానని నవీన్ గుప్తా హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆవుల రాజారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, వెంకటరామిరెడ్డి, లక్ష్మీకాంతం, మాధవరెడ్డి, కమలా పూల్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, సుధీర్ రెడ్డి, దావూద్, పుట్ట మహేందర్,షబ్బీర్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సేవలు గొప్పవి

– కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 26...** ఉప్పల్ నియోజకవర్గం నాచారం విలేజ్ 6 వ డివిజన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 300 మంది విద్యార్థులకు స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం 6 వ డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొని మాట్లాడుతూ పేద పిల్లలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు బుక్స్ స్టేషనరీ అందజేశారు. వారికి స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, స్కూల్ టీచర్స్ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సాంసన్, పాస్టర్ లాజరస్, సొసైటీ సభ్యులు గంగారపు సత్యపాల్ గ్రేస్ ఆర్థిల్ల మేరీ రమేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై ఉప్పల్ పిఎస్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు





**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 26** నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఏసిపి చక్రపాణి, ఉప్పల్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ రామలింగారెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఫిర్యాదు చేసిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ బృందం. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి సచిన్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్, చిల్కనగర్ డివిజన్ అధ్యక్షులు నవ కాంత్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, జావీద్, బాబీ, సాయి, సుమిత్, రఘు, సురేష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్




**వరంగల్ జులై26 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు, ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

## కళలు మన దేశ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి

– రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా కెవి రమణాచారి – నవ్య నాటక సమితి గాంధర్వం.. 3 గ్రంథం ఆవిష్కరణ



**సికింద్రాబాద్, సాక్ష్యం, జులై 26 :** కళలు మన దేశ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి పేర్కొన్నారు.దుర్గాబాయి దేశముఖ్ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ హాల్లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి నిర్వహణలో గాంధర్వం 3" గ్రంధాన్ని డా. కె.వి. రమణాచారి ముఖ్య అతిథులుగా హాజరై ఆచార్య టి. గౌరీశంకర్ తోకలిసి ఆవిష్కరించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి దుర్గాబాయి దేశముఖ్ కళాశాల హాల్లో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సెమినార్ "గాంధర్వం 3" ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా డా. కె.వి. రమణాచారి మాట్లాడుతూ సాహిత్యం, నృత్యం, సంగీతం, లలితకళల సమాహారమే గాంధర్వం అని అన్నారు. కళలు మన దేశ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, గంధర్వ అంశ వుంటేనే కళాకారులుగా రాణిస్తారని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 50 మంది పరిశోధకులు ఈ సదస్సు లో పాల్గొని, పరిశోధన అంశాలపై వ్యాసాలు రాయడం చాలా ఆనందదాయక విష యమన్నారు. విశ్వవిద్యాలయాలు చేయవలసిన కార్యక్రమాన్ని నవ్య నాటక సమితి నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గౌరవ అతిధిగా కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాల్నయ నాట్యాచార్యులు డా. జొన్నలగడ్డ అనురాధ మాట్లాడుతూ గాంధర్వం జాతీయ సదస్సు పరిధి విస్తృతమైనదని, నృత్య సంగీత రీతులలో వైవిధ్య భరితమైన రచనలు రాయడం ఒక శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా నవ్య నాటక సమితి తో తనకున్న సుదీర్ఘమైన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మరో గౌరవ అతిధి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్ మాట్లాడుతూ అరున్నర దశాబ్దాల నవ్య నాటక సమితి సాంస్కృతిక సేవ అపూర్వమైనదని అన్నారు. స్వర్గీయ వేమరాజు నరసింహారావు చిరస్మరణీయులని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నాట్యాచార్యులు డా. వనజా ఉదయ్, డా. జి. ఎల్. కె. దుర్గ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. నవ్య నాటక సమితి సభ్యులు వేమరాజు విజయకుమార్, నిష్ఠల సుధామాల, డా. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి, ఆర్. సుధారాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భారత భవిష్యత్తు కోసం కుటుంబ విలువలను ప్రోత్సహిస్తూ హన్మకొండలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం







**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 26...**ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ సహకారంతో ఒక ప్రత్యేక ఫెర్టిలిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం "%× ఋశ్రీబవ ఖీఋఎఱశ్రీఎ టశీతీ ×అఎఋ%'%ం ఎఱఎతీఋత్ ఖీబ్బతీవ%" అనే థీమ్‌తో, యువత, మహిళలకు కుటుంబ నిర్మాణ ప్రాధాన్యత, ఫెర్టిలిటీ ఆరోగ్యంపై సమయానుకూల అవగాహన, మరియు తల్లి %-% శిశు ఆరోగ్య రక్షణ వంటి అంశాలను చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జలగం కావ్యరావు (రీజినల్ మెడికల్ హెడ్), డాక్టర్ %ఋఅస్త్రఋ ఞఅఱ%, డాక్టర్ శ్రీలక్ష్మి (ప్రెసిడెంట్ %ఔొ+ూ%), డాక్టర్ కూరపాటి రాధిక (జనరల్ సెక్రటరీ %ఔొ+ూ%), డాక్టర్ అంబరీష్ (%=మీా -% గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్), పలు గౌరవనీయ వైద్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో జయ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు కూడా పాల్గొని తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం %-% కుటుంబ నిర్మాణంపై సమాజ అవగాహన కోసం అని వైద్యులు వెల్లడించారు. భారతదేశంలో తగ్గుతున్న జననాల రేటు, భవిష్యత్ తరాలకు పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో సమాజంలో ఫెర్టిలిటీ ఆరోగ్యం, సమయానుకూల వైద్య సలహా, తల్లితనం అవగాహన పై చర్చలు జరపడం అత్యంత అవసరం. యువతలో ఈ అవగాహన పెంపొందించడానికి వైద్య నిపుణులు శాస్త్రీయ సమాచారం పంచుకున్నారు మరియు ఐవిఎఫ్ వంటి ఆధునిక చికిత్సలపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన కార్యక్రమం ఈ కార్యక్రమం సందర్భంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇది భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ మరియు కుటుంబ నిర్మాణానికి ఒక సంకేతాత్మక చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక ప్రయోజనాల కోసం నిర్వహించబడింది. గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది, జయ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, స్థానిక మహిళా సంఘాలు, మరియు సమాజ ప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు.

**వైద్యుల అభిప్రాయాలు**

డాక్టర్ దుర్గ జి రావు మాట్లాడుతూ"ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండటం సమాజ అభివృద్ధికి పునాది. మహిళలు సమయానికి సరైన సమాచారాన్ని పొందడం ద్వారా తల్లితనం దిశగా ధైర్యంగా ముందుకు సాగగలరు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఆ అవగాహన కల్పించడం మా ప్రధాన ఉద్దేశ్యం."డాక్టర్ జలగం కావ్యరావు మాట్లాడుతూ.. "ఫెర్టిలిటీ అనేది కేవలం వైద్య అంశం మాత్రమే కాదు %-% ఇది కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన విషయం. మహిళలు మరియు యువత ఫెర్టిలిటీ ఆరోగ్యంపై మాట్లాడేందుకు, సమయానుకూల సలహా పొందేందుకు ప్రోత్సాహం కల్పించడం అవసరం. ఈ అవగాహన ద్వారా అనేక కుటుంబాలు సకాలంలో సహాయం పొందగలవు."ఈ కార్యక్రమం భవిష్యత్‌లో మరిన్ని ప్రాంతాల్లో కూడా నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా చర్యలు చేపట్టనున్నారు.

## బాధితురాలికి ఎల్ఓసి చెక్కు అందజేత

నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండలం కేంద్రానికి చెందిన పిట్ల రాధిక అనారోగ్యంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి సహా నిధి నుంచి వచ్చిన 1,10, 000/- ఒక లక్ష పదివేల రూపాయలు విలువ చేసే ఎల్ ఓ సి చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### వర్షాల దృష్ట్యా శివంపేట
## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ మధుకర్ రెడ్డి

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శివంపేట మండల ప్రజలు చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ కూడా వెళ్ళొద్దని అన్నారు. ప్రజలకు సూచనలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదు, స్కిడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అతి వేగంగా వాహనాలను నడపరాదు. ప్రమాద కారణాల దృష్ట్యా ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాలో విద్యుత్మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాలో విద్యుత్మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

### నాచారం డివిజన్‌లో అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని
## జోనల్ కమీషనర్‌ను కలసి వినతిపత్రం ఇచ్చిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్




**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 26...** నాచారం అన్నపూర్ణ కాలనీ సరిహద్దులోని సర్వే నెంబర్ 106, 107 ఇండస్ట్రియల్ బఫర్ జోన్ ఖాళీ స్థలం కబ్జా.కోట్లు విలువ చేసే ఈస్థలంలో బహుళ అంతస్తుల భవనం నిర్మించాలనేది వారి పన్నాగం. నాచారం వెస్లీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలుకు వెళ్లే దారినే కబళిస్తూ నిర్మాణం.స్థానిక నాయకులు మాట్లాడుతూ నాచారం ఇండస్ట్రియల్ ఏరియాకు అన్నపూర్ణ కాలనీ రెసిడెన్షియల్ ఏరియాకు మధ్య 100 అడుగుల వెడల్పుతో బఫర్ జోన్ ఉండాలని అదీ గాకుండా వెస్లీస్కూలు విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఈస్థలం నుంచే పాఠశాలకు వెళుతున్నారని, గత ఏడాది వారికి దారి లేకుండా కబ్జాదారులు ప్రహరీ గోడని నిర్మిస్తే రెవెన్యూ అధికారులు స్పందించి ఆ అడ్డుగ గోడను తొలగించడం జరిగింది.వారు మళ్లీ విద్యార్థులకు దారి లేకుండా చేసి సదరు స్థలాన్ని ఆక్రమించుకుని మళ్లీ నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగిందని జెడ్ సికి వినతి పత్రంలో పేర్కొన్నారు.గతంలో స్పందించిన తహశీల్దార్ సదరు స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ఆదేశించిన వారి ఆదేశాలను విస్మరించి నిర్మాణ పనులు మొదలు పెట్టడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.కావున ఇట్టి స్థలంపై అనేక వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో పూర్వపరాలు పరిశీలంచాలని, తప్పుడు ధ్రువపత్రాలతో పొందిన అనుమతులను వెంటనే రద్దు చేసి నిర్మాణం పనులను నిలిపివేసి స్థలాన్ని కాపాడాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను వారు కోరారు. లిఖిత పూర్వకంగా కోరుతూ జెడ్ సి కి వినతిపత్రం అందచేసిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెంద్రమౌళి, సినియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి, గందమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం మహా అన్నదాన కార్యక్రమం

– కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో



**అక్షర విజేత ,శివంపేట.** శ్రావణమాసం పురస్కరించుకొని శివంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొడకంచి సత్యా గౌడ్ గారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ రవీందర్ గౌడ్ నరసింహ గౌడ్ శ్రావణమాసం ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచన చాలా తక్కువ మందికి ఉంటుంది. కానీ శ్రీనివాస్ గౌడ్ బ్రదర్స్ కలిసి అన్నదానం చేయడం చాలా సంతోషించదగిన విషయం . వీరిని ఆంజనేయస్వామి భక్తులుఅభినందిస్తూ వీరికి ఎల్లప్పుడూ సహకార ఆంజనేయ స్వామి ఆశీర్వాదం ఉంటుందని ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మఅన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి దత్తు పంతులు, రామకృష్ణ నారం రావు ,శివప్రసాద్ గౌడ్ , సాయి మణికంఠ గౌడ్, ప్రదీప్ గౌడ్, సహకార ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ!

**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆవుల రాజిరెడ్డి, పి, నవీన్ గుప్త ఆధ్వర్యంలో!!**

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేదే కాంగ్రెస్ సర్కార్ నైజమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు.మండలంలోని పిల్లుట్ల, తిమ్మాపూర్,చిన్నగొట్టిముక్కుల, పాంబండ,కొంతాన్ పల్లి,శబాష్ పల్లి,దొంతి,శివ్వంపేట గ్రామాలలోని 18



లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన 7,50,000 సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను నవీన్ గుప్త నివాసంలో శనివారం అందజేశారు.ఈసందర్బంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను సకాలంలో అందించి ఆదుకుంటుందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీఉ మాలక్ష్మీకాంతారావు,కమలపూల్ సింగ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,వారాల గణేష్,కములయ్యగారి వెంకటేష్, దావుద్,బిస్కింద అంజయ్య,దేవనబోయిన కృష్ణ, ఒరే మల్లేష్,ఇసారపు రాజుగౌడ్,శబాష్ పల్లి అయ్యగారి యాదగిరి,రాచపల్లి బిక్షపతి,రాఘవరెడ్డి,మురళీ గౌడ్, కాముని శ్రీనివాస్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగం మరువలేనిది

**డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 26 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో కార్గిల్ దివాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్. అనంతరం ఆయన విలేకరుల





సమావేశంలో మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో దేశ సైనికుల త్యాగం మరువలేనని అన్నారు. దేశభద్ర, రక్షణంగా సైనికులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయనఅన్నారు.ఈ కార్యక్రమంలో కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదేరాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల అభినయ్, గంధసిరి అంబరీష, మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మరిపెడ మండల టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, వివిధ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 26 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కేంద్ర బస్టాండ్ ఆవరణం, ప్రధాన వీధుల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని, ప్రజలతో కలిసి శ్రమదానంలో భాగస్వామ్యులయ్యారు.



పరిసరాల పరిశుభ్రత అనేది అందరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజలలో భాగస్వామ్యాన్ని పెంచేలా ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు, మాజీ సర్పంచులు,యువజన నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రముఖ నాయకులు స్వయంగా పాల్గొనడం వలన ప్రజల్లో అవగాహన పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. శ్రమదానంలో ప్రజల భాగస్వామ్యం కొనసాగాలని అన్ని వర్గాలను డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.

# మరిపెడ ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన – రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న**

**డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 26 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా

మరిపెడ మున్సిపాలిటీ మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టబోయే ఈ అభివృద్ధి పనులు మరిపెడ పట్టణానికి ఒక సాంస్కృతిక, పారిశుద్ధ్య ఉద్ధరణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, "పట్టణ వాసులకు విశ్రాంతి స్థలం, పర్యాటక అభివృద్ధికి ఇది ఒక మెరుగైన మోడల్ ప్రాజెక్ట్ అవుతుంది. ప్రజల సహకారంతో మరిపెడను మరింత అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తున్నాం" అని తెలిపారు. మరిపెడ లోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి మహబూబాబాద్ రోడ్ వైపు రోడ్డు వెడల్పు పనులకు





శంకుస్థాపన చేసిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్... చెక్‌డాం మరమ్మత్తు పనులకు శ్రీకారం మరిపెడ మండలంలోని పురుషోత్తమగూడెం గ్రామంలో చెక్‌డాం మరమ్మత్తు పనులను అధికారికంగా ప్రారంభించారు ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్ ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ "ఈ చెక్‌డాం పునరుద్ధరణతో రైతులకు సాగునీటి లభ్యత పెరుగుతుంది. తద్వారా వ్యవసాయ ఉత్పత్తి మెరుగవుతుంది. ఇది ప్రజల అవసరాల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చూపే ప్రాముఖ్యమైన ఉదాహరణ" అని తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానిక రైతులు ఈ అభివృద్ధి చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, "చాలా కాలంగా పట్టించుకోని అభివృద్ధి పనులు ఇప్పుడు వేగంగా జరుగుతుండడం మా గ్రామానికి గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. మరమ్మత్తు పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ రామచంద్ర నాయక్ పునరుద్ఘాటిస్తూ ం "సంక్షేమమే మా లక్ష్యం. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూతన తెలంగాణ నిర్మాణం కోసం ఇది మరో బలమైన అడుగు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ, మోడల్ స్కూల్ లను అకస్మిక తనిఖీ చేసిన :: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 26 (సాక్ష్యం న్యూస్)

హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అన్నారు,

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు,

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆయన ఆదేశించారు,

కేజీబీవీ,తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు, విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు, తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనం





అందించాలని, సూచించారు

తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,

పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు,

భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని ఆయన తెలిపారు,

పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు,

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంబంధిత విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు..

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 26

...అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ 2025-26 సంవత్సరానికి ఇన్వెస్టిచర్ వేడుక శనివారం ఘనంగా జరుపుకుంది. కొత్తగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యుల అధికారిక ప్రవేశ వేడుకగా ఇది.పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, విద్యార్థులకు సమగ్ర అభ్యాస అనుభవాన్ని అందించడానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఇన్వెస్టిచర్ వేడుక పాఠశాల క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన సంఘటన. ఇది విద్యార్థులలో బాధ్యత నాయకత్వ సంస్కృతిని పెంపొందించడంలో పాఠశాల అంకితభావాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఇన్వెస్టిచర్ వేడుకకు రాజేంద్రనగర్‌లోని ఏసీపీ (ట్రాఫిక్) బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే గౌరవ అతిథి రామకృష్ణ పవిత్ర జ్యోతి వెలిగించడంతో వేడుక ప్రారంభమైంది. కొత్తగా ఎన్నికైన స్టూడెంట్



కౌన్సిల్ సభ్యులకు ముఖ్య అతిథి బ్యాడ్జ్‌లను ప్రదానం చేశారు. దీని తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం, పాఠశాల జెండాను ఆవిష్కరణ జరిగాయి. ముఖ్య అతిథి కొత్తగా ఎన్నికైన పాఠశాల క్యాబినెట్ సభ్యులను అభినందించారు. ప్రిన్సిపాల్ అన్నపూర్ణ కోడూరు కొత్త కౌన్సిల్ సభ్యులను అభినందించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# దేశంలో ఎక్కడలేని కుమ్మకు రాజకీయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయి... మాజీ మంత్రి కేటీఆర్

**... మల్లాపూర్ టిఆర్ఎస్వీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న కేటీఆర్**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 26....

మల్లాపూర్ విఎన్ఆర్ లో జరిగిన బీఆర్ఎస్వీ శిక్షణ తరగతుల్లో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడుతూ

దేశంలో ఎక్కడ జరగని దిక్కుమాలిన కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో జరుగుతున్నదని ఆరోపించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టు పనులను అప్పగించారని ఆరోపించారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

ఇంతకన్నా దిగజారుడు రాజకీయం.. దౌర్భాగ్యపు దందా ఇంకోటి ఉంటదా అన్నారు.సీఎం రేవంత్.. .సీఎం రమేశ్ ఇద్దరి బాగోతం నేను బయటపెట్టడంతో కుడిదిలో పడిన ఎలుకలా ఇద్దరూ కొట్టుకుంటున్నారని తెలిపారు.

లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు అట.. దానికి 1660 కోట్ల కాంట్రాక్టు అట అని ఎద్దేవా చేశారు.హెచ్సీయూ భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్లు దోచుకున్న.. లుచ్చా పనికి సహకరించినందుకు ఒక రోడ్డును క్రియేట్ చేశారని ఆరోపించారు.నేను ఆనాడు చెప్పింది ఈనాడు రుజువైంది. దొంగతనం బయటపడటంతో.. అటెన్షన్ డైవర్షన్ కు పనికి రాని కథలు చెబుతుండ్రన్నారు.

రూల్స్ ను బ్రేక్ చేయడం.. కాంట్రాక్టును అడ్డంగా అనుకున్న వాళ్లకు కట్టబెట్టడం



రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.నీ దోస్తు 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్.. 1660 కోట్ల కాంట్రాక్ట్ అని తేలిపోయిందన్నారు.ఈ కుంభకోణాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసేందుకు బీజేపీలో విలీనం అనే పనికిరాని, పస లేని చెత్త అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తున్నరని చెప్పారు.


తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ.. తెలంగాణ ప్రజల కోసం పోరాడే పార్టీ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఈ పనికి రాని చెత్త అంశాన్ని తెరపైకి తెచ్చి తెలంగాణ ప్రజలను కన్ ఫ్యూచ్ చేయాలని చూస్తున్నారన్నారు.

సీఎం రమేష్ – సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్ సి యు 10000 కోట్ల స్కాం పైనా.. రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చ కు సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శాంతి సాయి జెన్ శేఖర్,

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి

**అభినందనలు తెలిపిన చంద్రబాబు**

అమరావతి,జూలై26(సాక్ష్యం): పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా ఇవాళ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏ పదవి చేపట్టినా హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా అశోక్ గజపతి రాజు వ్యవహరిస్తారని కొనియాడారు. గోవా గవర్నర్‌గా నూతన బాధ్యతలను కూడా అంతే అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ సీఎం చంద్రబాబు శుభాభినందనలు తెలిపారు.



గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్‌గజపతిరాజుతో బాంబే హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పలువురు ఏపీ మంత్రులు, అశోక్ కుటుంబంతో పాటు– ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీ–డీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును గోవా సీఎం ప్రమోద్ సావంత్, మంత్రి లోకేష్ సత్కరించారు. అశోక్ గజపతిరాజుకి ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# హవేలీ ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తండా వాగును సందర్శించిన

**శనివారం మెదక్ ఆర్డిఓ రమాదేవి హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం**

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 26 జూలై కారణంగా వాగు పొంగిపొర్లింది. ఆర్డీవో రమాదేవి రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లుతుందని ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు.అని తెలిపారు .వంతెన దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని పంచాయతీ కార్యదర్శిని ఆర్డీఓ ఆదేశించారు.హవేలీ ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తండా వాగును సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి. శనివారం

మెదక్ ఆర్డిఓ రమాదేవి హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 26 జూలై కారణంగా వాగు పొంగిపొర్లింది. ఆర్డీవో రమాదేవి రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లుతుందని ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు.అని తెలిపారు .వంతెన దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని పంచాయతీ కార్యదర్శిని ఆర్డీఓ ఆదేశించారు.




# 75 చాలెంజ్!

ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.'75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి.

ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.



## చెత్తని పక్కాగా తుడిచేద్దాం




ఒకేసారి పెద్ద సంఖ్యలో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు షేర్ చేస్తుంటాం. దీంతో వాట్సాప్ వినియోగదారులకు స్టోరేజ్ సమస్యలు రావడం చాలా సహజం. ముఖ్యంగా గ్రూప్ చాట్‌లు, అనవసరమైన ఫార్వర్డ్ మెసేజ్‌లు స్టోరేజ్ ఫుల్ అయ్యేలా చేస్తాయి. ఫలితంగా ఫోన్ పనితీరు మందగిస్తుంది. కొత్త ఫైల్స్ స్టోర్ చేయడానికి స్థలం ఉండదు.వాట్సాప్ స్టోరేజ్‌ను సమర్థంగా నిర్వహిస్తే.. సగం సమస్య పరిష్కారం అయినట్టే. ఇందుకోసం మొదట మీ మొబైల్లో వాట్సాప్ ఓపెన్ చేసి, సెట్టింగ్స్‌కు వెళ్లండి. అక్కడ స్టోరేజ్ అండ్ డేటాను ఎంచుకోవాలి. అందులో మేనేజ్ స్టోరేజ్ ఆప్షన్‌ను ట్యాప్ చేయాలి. అప్పుడు 'లార్జ్ ఫైల్స్', 'ఫార్వర్డ్ మెనీ టైమ్స్' కేటగిరీలు చూడొచ్చు. ఫైల్స్‌ను త్వరగా గుర్తించడానికి లార్జెస్ట్ ద్వారా సార్టింగ్ చేయండి.ఎక్కువ స్థలం ఆక్రమిస్తున్న ఫైళ్లను సులభంగా గుర్తించవచ్చు. మీరు తొలగించదలచిన ఫైల్‌ను ఎంచుకుని, డిలిట్ చేసేయొచ్చు. అలాగే, గ్రూప్‌లోని మెసేజ్‌లన్నీ ఒకేసారి క్లియర్ చేయడానికి, ప్రత్యేక చాట్ క్లీనప్ ఆప్షన్‌ను కూడా వినియోగించుకోవచ్చు.

## తర్వాత చూద్దాంలే అనుకుంటే..




టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు.ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హాంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హోంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.



# పోయాం మోసం.. అనొద్దంటే..

జేబులో పర్సులు ఉండటం లేదు.. నోట్లు పెట్టుకోవడం ఎప్పుడో మానేశాం. అంతా ఫోన్‌తోనే.. డిజిటల్ వాలెట్‌లు దున్నేస్తున్నాయ్. యూపీఐ చెల్లింపులు పరిపాటిగా మారిపోయాయ్. స్కాన్ చేయడం.. ఖుషీగా సాగిపోవడం!! అంతా బాగానే ఉందిగానీ.. ఈ స్మార్ట్ పేమెంట్ల వెనుక జరుగుతున్న మోసాల సంగతేంటి?
మహేశ్‌ది వరంగల్. తను చేసిన హస్తకళాకృతులను ఆన్‌లైన్ ద్వారా అమ్ముతుంటాడు. ఓ వ్యక్తి పెద్ద ఆర్డర్ ఇస్తూ, UPI స్క్రీన్‌షాట్లు పంపాడు. కోరిన వస్తువులు డెలివరీ చేశాడు మహేశ్. ఆ తర్వాత ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి చేసిన చెల్లింపులు నకిలీవని తెలిసింది. అప్పటికే, రమేశ్ లక్ష రూపాయల నష్టం చవిచూశాడు. చెప్తూ వెళ్తే ఇలా చోటు చేసుకుంటున్న నకిలీ పేమెంట్లనే 'జంప్ పేమెంట్ స్కామ్' అంటున్నారు. ఇప్పుడిదో ట్రెండింగ్ మోసం. డిజిటల్ చెల్లింపులు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే దీనికి ప్రధాన కారణం.

### ఉన్నదీ హాంఫట్!

ఇలాంటి స్కామ్‌లు తెలివిగా సాగుతున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. మోసానికి గురవ్వడం ఖాయం. స్కామర్లు తాము పెద్ద కస్టమర్లుగా పరిచయం చేసుకుంటారు. భారీ ఆర్డర్ ఇస్తారు. పేమెంట్ చేశామని నకిలీ స్క్రీన్‌షాట్లు, రసీదులు పంపుతారు. 'పొరపాటున ఎక్కువ డబ్బు పంపించాం, దయచేసి ఆ డబ్బు వెనక్కి పంపండి' అని మర్యాదగా అడుగుతారు. బాధితులు వారి మాటలు నమ్మి డబ్బు వెనక్కి పంపేస్తారు. వాళ్లు పంపామని చెప్పిన డబ్బు కేవలం స్క్రీన్‌షాట్‌పైనే ఉంటుంది కానీ, ఆ మొత్తం మీ ఖాతాలో జమ కాదు. ఈ విషయం తెలియక వాళ్లు ఎక్కువగా పంపామని చెప్పిన మొత్తం తిరిగి చెల్లించేసి చేతులు కాల్చుకుంటాం అన్నమాట. అకౌంట్ వెరిఫై చేస్తే వాళ్ల తాలూకు ఎలాంటి లావాదేవీలూ కనిపించవు. ఎలాంటి రుజువులూ ఉండవు. మీరు పోగొట్టుకున్న డబ్బు వివరాలు మాత్రమే కనిపిస్తాయి. అప్పుడుగానీ మీరు మోసపోయారని అర్థం కాదు.

### అవగాహన అవసరం

ఈ జంప్ డిపాజిట్ మోసాలను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. అందుకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలి. ఫోన్‌కి వచ్చే మెసేజ్‌లు.. వాట్సాప్‌కి వచ్చే స్క్రీన్‌షాట్‌లను నిజం అని నమ్మొద్దు. వాటిని ఎవరైనా పంపేందుకు ఆస్కారం ఉంటుంది అనే లాజిక్‌ని డెవలప్ చేసుకోవాలి. అప్పుడు ఎవరైనా స్క్రీన్‌షాట్, మెసేజ్ పంపి మీకు డబ్బులు వచ్చేశాయని చెబితే నమ్మరు. మీ ఖాతాలో నిజంగా డబ్బు క్రెడిట్ అయిందో, లేదో బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. మీకు వచ్చిన మెసేజ్ బ్యాంకు అధికారిక సందేశమో కాదో చూసుకోవాలి. అప్పుడే.. ఇలాంటి జంప్ స్కామర్ల బారినపడకుండా ఉండగలం.

### రక్షణ ఎలా?

**వాస్తవాలు ధ్రువీకరించాలి:** స్క్రీన్‌షాట్లు లేదా మెసేజ్‌లపై నమ్మకం పెట్టుకోవద్దు. బ్యాంకు యాప్‌లో గానీ, వెబ్‌సైట్‌లో గానీ.. మీ ఖాతా చూశాకే ఆ పేమెంట్‌ను నమ్మండి. స్క్రీన్‌షాట్లు, మెసేజ్‌లు జనరేట్ చేయడం ఈ డిజిటల్ జమానాలో తేలిక అని గ్రహించాలి. అంతేకాదు, బ్యాంకు అఫీషియల్ ట్రాన్సాక్షన్ స్క్రీన్‌షాట్ తీయడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తెరగాలి.పదేపదే అడిగారా..: స్కామర్లు సాధారణంగా ఎక్కువగా ఒత్తిడి చేస్తారు. 'త్వరగా డబ్బు పంపించాలి' అని అడుగుతుంటారు. ఇలా పదేపదే కాల్స్ చేస్తున్నారంటే.. కచ్చితంగా వాళ్లు స్కామర్లే అని గుర్తించాలి.

**తస్మాత్ జాగ్రత్త:** మీరేదైనా వ్యాపారం చేస్తున్నట్టయితే.. చెక్కులు గానీ, పెద్దమొత్తంలో లావాదేవీ గానీ బ్యాంకు నుంచి క్లియరెన్స్ వచ్చే వరకు వేచి ఉండటం చాలా అవసరం. బ్యాంకు అప్లికేషన్ల ద్వారా అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నిజం అని నమ్మండి. గిఫ్ట్‌కార్డులు లేదా ఇతర అనుమానాస్పద పద్ధతుల ద్వారా డబ్బు తిరిగి పంపాలని అడిగితే, జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే.. డబ్బు పోగొట్టుకున్న బాధితులు ఆయా ప్లాట్‌ఫామ్‌లలో పంపినవాటిని ఆధారాలుగా చూపలేరు.

### సమస్యను ఎవరికి రిపోర్ట్ చేయాలి?

అవగాహన లేక మోసపోయాం అని చింతిస్తూ కూర్చోవద్దు. ఆర్థిక నష్టం జరిగిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వండి. ఒకవేళ మీరు అఫీషియల్‌గానే బ్యాంకుల నుంచి డబ్బు పంపి ఉంటే స్టేట్‌మెంట్స్‌ని రుజువులా చూపొచ్చు. అలా కాకుండా మీరేదైనా గిఫ్ట్‌కార్డుల్ని పంపితే.. వాటికి బ్యాంకులు బాధ్యత వహించవు. తర్వాత సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయడం అవసరం. అందుకు https://www.cybercrime.gov.in సైట్‌ని చూడండి. టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. UPI పేమెంట్ సమస్యల కోసం NPCI పోర్టల్ ద్వారా కూడా కంప్లయింట్ చేయొచ్చు. అయితే మీరు ఎలాంటి ఫిర్యాదు చేయడానికైనా రుజువులు అవసరం. అందుకే.. మీరే చేసిన చెల్లింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, ఇతర మెసేజ్‌లను భద్రపరుచుకోండి.

### ఇతర యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్లు..

**భీమ్ యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్: 1800-120-1740,** మెయిల్ ఐడీ: bhim@npci.org.in

**గూగుల్ పే కస్టమర్ కేర్ నెంబర్: 1800-419-0157,** మెయిల్ ఐడీ: support-in@google.com

**ఫోన్ పే కస్టమర్ కేర్ నెంబర్: 080-68727374 / 022-68727374, మెయిల్ ఐడీ:** support@phonepe.com

**పేటీఎం కస్టమర్ కేర్ నెంబర్: 0120-4456-456, మెయిల్** ఐడీ: care@paytm.com

**అమెజాన్ పే కస్టమర్ కేర్: 1800-419-7355, మెయిల్** ఐడీ: cs-reply@amazon.in

# స్మార్ట్‌ఫోన్ మెయింటేన్ చేస్తే చాలదు..

# స్మార్ట్‌గా ఆలోచించాలి..

ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..

స్మార్ట్‌ఫోన్
మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

### ఎలా జాగ్రత్తపడాలి?

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

వీటి సాయం తీసుకోండి
నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి (DOT): https://sancharsaathi.gov.in/sfc/
నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/
ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/
వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN):
https://sancharsaathi.gov.in/InternationalCall/
భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు https://www.endnowfoundation.org/how-to-report-on-social-media/ సైట్‌ని చూడొచ్చు.

నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?
ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు +91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.





# ఇంగ్లాండ్ 669 ఆలౌట్..

## భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!

ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా - జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు.

ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు. 225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు.

ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షుల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

# జో రూట్ సరికొత్త చరిత్ర

జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు. రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం



సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది.కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు.రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు.కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు.మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 పరుగులు చేశాడు.రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోహదపడ్డాయి, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్టులలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు.ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది. 2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

# 37 బంతుల్లో సెంచరీ..

## టిమ్ డేవిడ్ సునామీ

ఆస్ట్రేలియా, విండీస్ మధ్య జరుగుతున్న %ు%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అద్భుతవిజయం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది.పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిండ్ అండగా నిలబడ్డాడు.

5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సునామీ సృష్టించ్నా. డేవిడ్ -ఓవెన్ (16 బంతుల్లో 36 పరుగులు) ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించి 17వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేరుకుంది. డేవిడ్ సెంచరీ విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని కమ్మేసింది. క్రిస్ గేల్ తర్వాత




మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన రెండో ఆటగాడు అయ్యాడు. జోష్ ఇంగ్లిస్ (43 బంతులు) ఆస్ట్రేలియా తరపున గతంలో చేసిన వేగవంతమైన %ు%20 సెంచరీని ఆరు బంతుల తేడాతో బద్దలు కొట్టాడు డేవిడ్. రొమారియో షెపర్డ్ (2-39) బౌలింగ్‌లో బంతిని ఫైన్ లెగ్ వద్ద ఫ్లిక్‌చేసి తొలి సెంచరీ చేశాడు. డేవిడ్ స్పిన్నర్ గుడాకేష్ మోతీ వేసిన ఓ ఓవర్‌లో 28 పరుగులు రాబట్టాడు. అందులో నాలుగు సిక్స్‌లు కొట్టాడు. అక్కడి నుంచి పూనకం వచ్చినట్టు ఆడాడు. అకేల్ జెరోమ్ హొసేన్‌ను మిడ్‌వికెట్‌పై కొట్టిన భారీ సిక్స్ ఇన్నింగ్స్‌కే హైలైట్. ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు కెప్టెన్ హోప్ కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. కానీ డేవిడ్ సెంచరీతో అది పక్కకుపోయింది. 57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను ఆస్ట్రేలియా కలిగి ఉంది - షేన్ వాట్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, డేవిడ్ వార్నర్, జోష్ ఇంగ్లిస్, బెత్ మూనీ ఈ ఘనత సాధించారు. ఈ సిరీస్‌లో హోప్, బ్రాండన్ కింగ్ వరుసగా రెండో అర్ధ సెంచరీలు నమోదు చేశారు. విండీస్ కెప్టెన్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తర్వాత దాన్ని సెంచరగా మలుచుకున్నాడు. పది ఓవర్లకు వికెట్లు ఏమీ నష్టపోకుండా 106 పరుగులు చేసింది. మిచ్ ఓవెన్ (1-23) 125 పరుగుల వద్ద ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని విడదీశాడు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న కింగ్ ఏడో సిక్స్ కొట్టడానికి ప్రయత్నించి అబాట్ చిక్కాడు. మరోవైపు హోప్ మాత్రం ధాటిగా ఆడాడు. ఆడమ్ జంపా వేసిన ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది 19 పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌లో హోప్ సింగిల్ తీసి తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. కానీ నాథన్ ఎల్లిస్ (1-37) తన చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతే కాకుండా రోవ్‌మన్ పావెల్ వికెట్‌ను కూడా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా ఆఖరి ఓవర్లలలో కట్టడి చేయగిగలిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టులో మాక్స్వెల్ వరుసగా రెండో మ్యాచ్ కు ఓపెనర్ గా వచ్చాడు. తొలి ఓవర్‌లోనే అరంగేట్ర ఆటగాడు జెడియా బ్లేడ్స్ వేసిన బౌలింగ్‌లో 16 పరుగులు రాబట్టారు. మొదట్లో బాగానే ఆడిన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లయతప్పింది. దీంతో వారు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. అప్పుడు ఐదో బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగాడు డేవిడ్. మొదట్లో నెమ్మదిగా ఆడుతూ గేర్ మార్చాడు. మొదటి పిఫ్టీని కేవలం 16 బంతుల్లో చేసిన డేవిడ్, తర్వాత మరో 20 బంతుల్లో మిగతా 50 కొట్టేసి ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డులు బ్రేక్ చేశాడు.

# ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

## సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం

ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి.




వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.

# షార్ట్ బాల్స్ ఆడలేకపోతే టెన్నిస్, గోల్ఫ్ ఆడండి

## రిషభ్ పంత్ గాయంపై గవాస్కర్ ఫైర్!

కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌పై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. షార్ట్ పిచ్ బాల్స్



ఆడటం చేతగాని వాళ్ల కోసం ఈ రూల్ తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ రూల్‌కు బదులు ఇంజ్యూరీ రీప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి కాలి పాదానికి బలంగా తాకింది. దాంతో కాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. తీవ్ర గాయమైనా రిషభ్ పంత్ జట్టు కోసం బ్యాటింగ్ కొనసాగించి హాఫ్ సెంచరీ సాధించాడు. బై రన్నర్ రూల్‌ను ఐసీసీ ఎత్తేయడంతో కుంటుతూనే బ్యాటింగ్ చేశాడు. పంత్ బాధను చూసిన గవాస్కర్.. ఐసీసీ రూల్స్‌పై అసహనం వ్యక్తం చేశారు. రిషభ్ పంత్ తరహాలో స్పష్టమైన గాయం ఉందని తెలిసినప్పుడు లైక్ ఫర్ లైక్ సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశారు. వికెట్ కీపర్‌కు వికెట్ కీపర్, ఆల్‌రౌండర్‌కు ఆల్‌రౌండర్, బౌలర్‌కు బౌలర్, బ్యాటర్‌కు బ్యాటర్‌ను అనుమతించేలా రూల్స్ తీసుకురావాలని కోరారు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను తప్పుబట్టారు.'షార్ట్ పిచ్ బాల్స్ ఆడలేకపోతే క్రికెట్ ఆడొద్దు. ఏ టెన్నిసో, గోల్ఫ్ ఆడుకోవాలి. అక్కడ గాయపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. షార్ట్ బాల్స్ ఆడలేక గాయపడే వారికి కంకషన్ సబ్‌స్టిట్యూట్ కింద మరో ఆటగాడిని రిప్లేస్ చేయడం సరికాదు. రిషభ్ పంత్‌లా స్పష్టమైన శరీర గాయాలైనప్పుడు రీప్లేస్‌మెంట్ ఆటగాడిని అనుమతించాలి.'అని సోనీ స్పోర్ట్స్ షోలో గవాస్కర్ అన్నారు. ఇప్పటికే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇచ్చేలా రూల్స్ మార్చాలని ఐసీసీని కోరాడు.ఆస్ట్రేలియా దివంగత క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం నేపథ్యంలో ఐసీసీ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్ తీసుకొచ్చింది. తలకు గాయమైనప్పుడు ఫిజియోలు వచ్చి ఆటగాళ్లను చెక్ చేసేలా కండిషన్ పెట్టింది. కంకషన్ సబ్‌గా ఆడిన తొలి ఆటగాడిగా ఆస్ట్రేలియా క్రికెటర్ మార్నస్ లబుషేన్ నిలిచాడు. 2019లో యాషెస్ సిరీస్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి స్టీవ్ స్మిత్ తలకు తగిలింది. అతని స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మార్నస్ లబుషేన్‌ను బ్యాటింగ్ చేశాడు. అయితే ఈ రూల్‌ను మిస్ యూస్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తలకు చిన్న గాయం అయినా కంకషన్ సబ్‌స్టిట్యూట్ తీసుకుంటున్నారు. లైక్ ఫర్ లైక్ రిప్లేస్‌మెంట్ ఆటగాళ్ల విషయంలో జట్లు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఈ రూల్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# 42 ఏళ్ల తర్వాత మాంచెస్టర్‌లో టీమిండియా చెత్త రికార్డ్

క్రికెట్‌లో రికార్డులు సృష్టించడం, తిరగరాయడం సహజం. అయితే కొన్ని రికార్డులు మాత్రం ఏ జట్టు కూడా కోరుకోదు. ప్రస్తుతం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ అలాంటి ఓ అనవసరమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ టెస్టులో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్ ఇద్దరూ సున్నా పరుగులకే ఔట్ అయ్యి, 42 సంవత్సరాల క్రితం నమోదైన ఓ చెత్త రికార్డును సమం చేశారు.భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లిద్దరూ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటవడం ఇది రెండోసారి మాత్రమే. చివరిసారిగా 1983లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో సునీల్ గవాస్కర్, కృత్తి వెంకట్రాఘవన్ సున్నా పరుగులకే వెనుదిరిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ టెస్టు మ్యాచ్‌లోనూ ఇలాంటి దుస్థితి భారత్‌కు ఎదురు కాలేదు. కానీ, మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యువ ఓపెనర్లు సాయి సుదర్శన్ (0), యశస్వి జైస్వాల్ (0) ఇద్దరూ ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేవలం రెండు బంతుల్లోనే వీరిద్దరిని ఔట్ చేయడం ఈ అరుదైన, అనవసరమైన రికార్డు నమోదైంది.ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 61 పరుగులు, యశస్వి జైస్వాల్ 58 పరుగులు చేసి భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా తడబడ్డారు. మొదటి ఓవర్ చివరి బంతికి జైస్వాల్, ఆ తర్వాతి ఓవర్ మొదటి బంతికి సుదర్శన్ ఔటవడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. చారిత్రాత్మక ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో భారత్‌కు టెస్టుల్లో రికార్డు అంత బాగాలేదు. ఇక్కడ ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఐదు మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఈ నేపథ్యం, కీలకమైన సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడం భారత జట్టుపై మరింత ఒత్తిడిని పెంచింది.ప్రస్తుతం సిరీస్‌లో వెనుకబడిన భారత్, ఈ మ్యాచ్



గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే, ఓపెనర్ల ఘోర వైఫల్యం జట్టుకు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు ఎలా రాణిస్తారో, భారత్ ఈ ఒత్తిడిని తట్టుకుని నిలబడుతుందో లేదో చూడాలి. ఈ అనవసర రికార్డు భారత్ టెస్టు చరిత్రలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది.

# జయ భేరి ఆర్ట్స్‌లో మేం తీసిన చిత్రాలన్నీ ఒకెత్తు.. 'అతడు' ఇంకో ఎత్తు.. :రీ రిలీజ్ ప్రెస్ మీట్‌లో మురళీ మోహన్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన 'అతడు' క్లాసిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. 'అతడు' చిత్రం క్రేజ్ ఇప్పటికీ ఎప్పటికీ చెక్కు చెదరకుండా అలానే నిలిచింది. జయభేరి ఆర్ట్స్ బ్యానర్ మీద మురళీ మోహన్ నిర్మించిన ఈ చిత్రాన్ని మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఆగస్ట్ 9న రీ రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'మా బ్యానర్‌లో 2005 ఆగస్ట్ 10న అతడు సినిమాను రిలీజ్ చేశాం. ఇప్పుడు ఆగస్ట్ 9న మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నాం. టెక్నాలజీ పరంగా అప్ గ్రేడ్ చేసి ఈ మూవీని మళ్లీ విడుదల చేస్తున్నాం. ఈ క్రమంలో మాకు ప్రసాద్ అండ్ టీం సహకరించింది. రైటర్‌గా త్రివిక్రమ్ గారు మంచి సక్సెస్‌లో ఉన్నప్పుడు మా బ్యానర్‌లో దర్శకుడిగా పరిచయం చేసి, ఆయనతో మొదటి సినిమా చేయాలని అనుకున్నాం. ఆ టైంలో కథ చెప్పమని ఆయన్ను పిలిపించాం. స్రవంతి కిషోర్ గారికి మాటిచ్చాను.. వారి బ్యానర్‌లో సినిమా చేసిన తరువాత మీ వద్దకు వస్తానని త్రివిక్రమ్ అన్నారు. ఆ తరువాత మా వద్దకు వచ్చి మూడు గంటల పాటుగా ఈ 'అతడు' కథను కళ్లకు కట్టినట్టుగా చెప్పారు.

హీరో అంటే సుగుణాభిరాముడు అని అంతా అనుకునేలా పాత చిత్రాలు వస్తుండేవి. కానీ ఇందులో హీరో పాత్ర కాస్త నెగెటివ్ ధోరణిలో ఉంది కదా? అని అంటే.. ఇప్పుడు అదే ట్రెండ్ అని త్రివిక్రమ్ అన్నారు. సరే అని అంతా ఆయన మీదే భారం వేశాం. ఓ ఇంటి సెట్‌ను వేస్తే అందరూ అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. దాదాపు 90 శాతం సీన్లు అదే సెట్‌లో షూటింగ్ చేశాం. ఆ తరువాత ఆ సెట్‌ను చాలా మంది వాడుకున్నారు. అయితే ఆ తరువాతి కాలంలో ఓఆర్ఆర్ రావడంతో ఆ సెట్ వెళ్లిపోయింది. లేదంటే అక్కడే ఓ స్టూడియో కూడా కట్టేవాళ్లం. 'అతడు' మూవీ కోసం మహేష్ బాబు గారు చాలా సహకరించారు. ఎంత ఆలస్యమైనా సరే, ఎన్ని డేట్లు అయినా సరే మహేష్ బాబు గారు ఇచ్చారు. క్లైమాక్స్ ఫైట్ కోసం చాలా కష్టపడ్డారు. సినిమాకు చాలా మంచి పేరు వచ్చింది. బుల్లితెరపై 'అతడు' కొత్త చరిత్రను సృష్టించింది. ఈ చిత్రం మా సంస్థకు మంచి గౌరవాన్ని తీసుకు వచ్చింది.

నా సోదరుడు కిషోర్ తనయ ప్రియాంక ఈ మూవీని టెక్నికల్‌గా అప్ గ్రేడ్ చేసి అందరి ముందుకు తీసుకు వస్తున్నారు. ఇక ముందు ప్రియాంక ఆధ్వర్యంలో జయ భేరి ఆర్ట్స్ నుంచి సినిమాలు వస్తూనే ఉంటాయి. రీ రిలీజ్ కోసం గత కొన్నేళ్ల నుంచి అందరూ నన్ను సంప్రదిస్తూ ఉన్నారు. జితేంద్ర వచ్చి అడిగిన తరువాత కాదనలేక పోయాను. 'అతడు' రీ రిలీజ్ బ్లాక్ బస్టర్ అవుతుందని కచ్చితంగా నమ్ముతున్నాను. ప్రసాద్ ఐమాక్స్ బిగ్ స్క్రీన్ మీదకు సినిమాను తీసుకు రావడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. 'అతడు' సినిమాలోని ప్రతీ డైలాగ్‌ను జనాలు ఇప్పటికీ వాడుకుంటూనే ఉంటారు. సెన్సార్ వాళ్లు 'అతడు' మూవీని చూసి ఇంగ్లీష్ సినిమాలా ఉందని అన్నారు. థియేట్రికల్ పరంగా మేం అనుకున్నంత రేంజ్‌లో ఆడలేదు. కానీ బుల్లితెరపై మాత్రం రికార్డులు క్రియేట్ చేసింది. ఈ మూవీ కోసం వేసిన సెట్‌ను ఇతర ప్రొడక్షన్ కంపెనీలు కూడా వాడుకున్నాయి. వాటి ద్వారా కూడా చాలా డబ్బులు వచ్చాయి. కమర్షియల్‌గా 'అతడు' పట్ల మేం సంతృప్తిగానే ఉన్నాం. మేం తీసిన అన్ని చిత్రాలు ఒకెత్తు.. 'అతడు'



ఇంకో ఎత్తు. అప్పటికే అధునాతన సాంకేతికతతో 'అతడు' మూవీని తీశాం. అద్భుతమైన డైలాగ్స్‌తో త్రివిక్రమ్ అందరినీ మెప్పించారు. అందుకే త్రివిక్రమ్ మాటల మాంత్రికుడు అయ్యారు.

నాకు ఈ చిత్రంలో త్రివిక్రమ్ వేషం ఇవ్వలేదు. 'నాకు వేషం ఇవ్వండి అని ఎవ్వరినీ అడగొద్దు' అంటూ మా ఆవిడ నాకొక కండీషన్ పెట్టారు. అందుకే ఇంత వరకు ఎవ్వరినీ నేను వేషం అడగలేదు. మహేష్ బాబు గారు, త్రివిక్రమ్ గారు డేట్లు ఇస్తే 'అతడు' సీక్వెల్‌ను మా బ్యానర్ నిర్మిస్తుంది. 'అతడు' మూవీకి మొదట్లో డివైడ్ టాక్ వచ్చింది. కానీ బుల్లితెరపై వచ్చాక 'అతడు' గొప్పదనాన్ని అందరూ తెలుసుకున్నారు. అందుకే ఈ రీ రిలీజ్‌కు ఇంత క్రేజ్ ఏర్పడింది. ఒకప్పుడు థియేటర్లో మాత్రమే సినిమాలు చూస్తుండేవారు. ఆ తరువాత టీవీలు వచ్చాయి. కానీ ఇప్పుడు రకరకాల మాధ్యమాలు వచ్చాయి. అందుకే ఇప్పుడు థియేటర్లో సినిమాలు ఎక్కువగా ఆడటం లేదు. టెక్నికల్‌గా 'అతడు'ని అప్ గ్రేడ్ చేసి గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. ఓ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ వచ్చి థియేటర్‌కు వచ్చి సినిమాను చూడాలంటే తలకు మించిన భారంగా మారింది. పార్కింగ్, పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు, టికెట్ల రేట్లు ఇలా అన్నీ ఎక్కువగా పెరిగాయి. 'అతడు' ప్రొడక్షన్ విషయంలోనూ త్రివిక్రమ్ మొత్తం బాధ్యతను తీసుకున్నారు. షూటింగ్, షెడ్యూల్స్ కాస్త ఆలస్యం అయ్యాయి. కానీ అనుకున్నట్టుగా మూవీని త్రివిక్రమ్ తీశారు.

ఇక ఇందులో నాజర్ గారు పోషించిన పాత్రకి శోభన్ బాబు గారిని అనుకున్నాం. ఆ పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్‌ను పంపించాం. కానీ శోభన్ బాబు గారు మా ఆఫర్‌ను తిరస్కరించారు. హీరోగానే అందరికీ గుర్తుండాలి కానీ ఇలా ఇంకో పాత్రలో నన్ను గుర్తు పెట్టుకోకూడదు అని ఆయన ఆ పాత్ర రిజెక్ట్ చేశారు. త్రివిక్రమ్ గారు 'అతడు' మూవీని చాలా డిఫరెంట్‌గా తీశారు. ఆ టైంలో ఈ మూవీ ఓవర్సీస్‌లో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. బుల్లితెరపై ఎక్కువ సార్లు ప్రదర్శించిన చిత్రంగా 'అతడు' రికార్డులు క్రియేట్ చేసింది' అని అన్నారు.

మహేష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధి అన్వేష్ మాట్లాడుతూ .. ''అతడు' సినిమాను మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 9న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. ఈ రీ రిలీజ్‌ల ద్వారా ఎంత డబ్బు వచ్చినా సరే దాన్ని ఫౌండేషన్ కోసమే వాడుతున్నాం. మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటామ'ని అన్నారు.

జయభేరి ఆర్ట్స్ ప్రతినిధి ప్రియాంక దుగ్గిరాల మాట్లాడుతూ .. ''అతడు' మూవీని ఫిల్మ్‌లో తీశారు. ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకుని దాన్ని 8k, సూపర్ 4Kలోకి మార్చాం. డాల్బీ సౌండ్ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. క్లైమాక్స్ ఫైట్‌లో సౌండింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. మళ్లీ ఈ మూవీని థియేటర్లో చూస్తే పాత రోజులు గుర్తుకు వస్తాయి' అని అన్నారు.

ఎక్సెల్ బ్యానర్ ప్రతినిధి జితేంద్ర గుండపనేని మాట్లాడుతూ .. 'సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 9న 'అతడు' మూవీని రీ రిలీజ్ చేస్తున్నాం. నాకు 'అతడు' చిత్రం చాలా ఇష్టం. రీ రిలీజ్ అని తెలిసిన వెంటనే నేను వెళ్లి సంప్రదించాను. ఇప్పటి వరకు రీ రిలీజ్ అయిన చిత్రాల కంటే ఎక్కువగా కలెక్షన్లను సాధిస్తుందని నమ్ముతున్నాను. మరోసారి 'అతడు' మూవీ అందరినీ ఆకట్టుకుంటుందని భావిస్తున్నామ'ని అన్నారు.

## ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టి-సిరీస్ ఫిల్మ్స్, "స్పిరిట్" రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ నుంచి ప్రారంభం



వరుస పాన్-ఇండియా హిట్స్ అందించిన తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'స్పిరిట్' లోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

హై-ఆక్టేన్ పాన్-వరల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం సంచలనం క్రియేట్ చేసే పవర్ ఫుల్ కొలాబరేషన్ ని చూస్తోంది.ఈ చిత్రంలో ప్రభాస్ కు జోడిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్‌లో తన అద్భుతమైన నటనతో పేరుతెచ్చుకున్న త్రిప్తి ఫస్ట్ టైమ్ ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది.ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ చివరి నుండి ప్రారంభం కానుందని టీం అధికారికంగా తెలియజేసింది. ఇది గ్రాండ్ సినిమాటిక్ జర్నీకి ప్రారంభాన్ని సూచిస్తుంది.స్పిరిట్ గ్లోబల్ మూవీగా రూపొందుతోంది. దీనిని తొమ్మిది భాషలలో విడుదల చేయడానికి ప్లాన్స్ సిద్ధం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కేల్, యూనివర్సల్ అప్పీల్ తో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా అలరించబోతోంది. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టి-సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. మ్యాసీవ్ స్కేల్, ఫ్రెష్ లీడ్ పెయిర్, బ్లాక్ బస్టర్ దర్శకుడితో స్పిరిట్ ఇండియన్ సినిమాలో ఒక ల్యాండ్‌మార్క్‌గా మారనుంది.

## కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉ ఒడడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.




# డైలాగ్ కింగ్ సాయి కుమార్ బర్త్ డే స్పెషల్

విలక్షణ నటుడు సాయి కుమార్ పేరు వింటే ఎన్నో అద్భుతమైన డైలాగ్‌లు మన కళ్ల ముందు మెదులుతాయి. హీరోగా, విలన్‌గా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా, డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలతో దక్షిణాది సినీ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. నేడు (జూలై 27) ఆయన 65వ పుట్టిన రోజు. ఇక ఈ ఏడాదితోనే ఆయనకు నటుడిగా 50 ఏళ్లు నిండాయి. ఈ 50ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో గొప్ప చిత్రాలతో మెప్పించిన సాయి కుమార్ ఈ ఏడాది బ్లాక్ బస్టర్ ప్రాజెక్ట్‌లతో బాక్సాఫీస్ వద్ద సందడి చేశారు. ఇలాంటి అద్వితీయ నటుడి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం మీకోసం.

1975 జనవరి 9న 'దేవుడు చేసిన పెళ్లి' చిత్రంతో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆ చిత్రం కూడా సంక్రాంతికి విడుదలై అప్పట్లో సంచలనం సృష్టించింది. నటుడిగా 50వ ఏటలోకి అడుగు పెట్టిన సాయి కుమార్ ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం అనే చిత్రంలో నటించి మెప్పించారు. ఆ సినిమా ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక ఇదే ఏడాది సాయి కుమార్ ప్రధాన పాత్రను పోషించిన 'కోర్ట్' మూవీ కూడా భారీ విజయాన్ని సాధించింది.కొత్త తరం ఆర్టిస్టులు వస్తున్నా, గట్టి పోటీ ఏర్పడినా.. నటుడిగా 50 ఏళ్లు గడిచినా కూడా సాయి కుమార్ ఇప్పటికీ చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ.. ప్రతీ సినిమాతో ప్రేక్షకుల్ని మెప్పిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సాయి ధరమ్ తేజ్ 'సంబరాల ఏటిగట్టు', నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్', కిరణ్ అబ్బవరం 'కే ర్యాంప్', అల్లరి నరేష్ '12ఏ రైల్వే కాలనీ', 'ధర్మస్థల నియోజకవర్గం', 'రాజాధి రాజా', కోన వెంకట్ గారితో ఓ సినిమా, ఎస్వీ కృష్ణారెడ్డి గారితో మరో చిత్రం అంటూ ఇలా ఫుల్ బిజీగా ఉన్నారు.



సాయి కుమార్ కేవలం తెలుగు ప్రాజెక్టులతోనే కాకుండా కన్నడ, తమిళ చిత్రాలతోనూ సందడి చేస్తున్నారు. కన్నడలో 'చౌకీదార్', 'సత్య సన్నాఫ్ హరిశ్చంద్ర', శివ రాజ్ కుమార్ గారితో ఓ సినిమా చేస్తున్నారు. తమిళంలో 'డీజిల్', విక్రమ్ ప్రభుతో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. ఇక వెబ్ సిరీస్‌ల విషయానికి వస్తే దేవా కట్టా 'మయసభ', క్రిష్ తెరకెక్కిస్తున్న 'కన్యా శుల్కం' అంటూ అలరించబోతోన్నారు. సాయి కుమార్ తన తనయుడు ఆదితో 'ఇన్‌స్పెక్టర్ యుగంధర్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఇక సాయి కుమార్ నట వారసత్వాన్ని కూడా ఆది ముందుకు తీసుకు వెళ్తున్నారు. ఆది త్వరలోనే 'శంబాల' అంటూ అందరినీ మెప్పించబోతోన్నారు. సాయి కుమార్ ఇలాంటి పుట్టిన రోజులెన్నో జరుపుకోవాలని అభిమానులు, సినీ ప్రేమికులు కోరుకుంటున్నారు.

# కూలీలో అందరూ రిలేట్ అయ్యే చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను

## కూలీ పవర్ ఫుల్ ఎంటర్‌టైనర్. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు: హీరోయిన్ శ్రుతి హసన్



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రుతి హసన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**కూలీ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

-రజినీకాంత్ గారితో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. చాలా గ్రేట్ ఎక్స్పిరియన్స్.

-ఈ సినిమాలో నా క్యారెక్టర్ నాకు పర్సనల్ చాలా కనెక్ట్ అయింది. ఆడియన్స్ కూడా తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉంది. ముఖ్యంగా అమ్మాయిలు చాలా కనెక్ట్ అవుతారు. ఒక అమ్మాయిగా ఆ క్యారెక్టర్ కి నేను చాలా కనెక్ట్ అయ్యాను. నా క్యారెక్టర్ లో చాలా మంచి ఎమోషన్ ఉంటుంది. డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా డిజైన్ చేశారు

**మీరు ఈ సినిమాలో రజనీకాంత్ గారి కూతురుగా కనిపిస్తారని వినిపిస్తోంది?**

లేదండీ. నేను సత్య రాజ్ గారి అమ్మాయిగా కనిపిస్తాను.

**నాగార్జున గారు ఉపేంద్ర గారు ఇలా చాలామంది స్టార్స్ ఉన్నారు. వాళ్ళ అందరితో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎలా అనిపించింది?**

-అమేజింగ్ ఎక్స్పిరియన్స్. ఇప్పటి వరకు చాలా మంది స్టార్స్ తో కలిసి పని చేశాను. కానీ ఈ ఎక్స్పిరియన్స్ మాత్రం చాలా డిఫరెంట్. ప్రతి ఆర్టిస్ట్ కి ఇంతమంది సూపర్ స్టార్స్ తో ఒకే సినిమాలో పని చేసే అవకాశం దొరకదు. ఇది చాలా స్పెషల్ మూవీ.

**డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ గారు ఈ కథ గురించి చెప్పినప్పుడు మీకు నచ్చిన ఎలిమెంట్ ఏమిటి?**

-నేను మ్యూజిక్ ఆల్బమ్ కోసం ఆయన్ని కలవడం జరిగింది. ఆ వర్క్ జరుగుతున్నప్పుడు ఆయన సర్ప్రైజింగ్ గా ఈ క్యారెక్టర్ గురించి చెప్పారు. లోకేష్ గారి సినిమాలు డార్క్, గన్స్. యాక్షన్ తో ముడిపడి ఉంటాయి.ఈ సినిమాలో ఆయన చెప్పిన స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చింది.

-రజినీకాంత్ గారి క్యారెక్టర్, నా కారెక్టర్ తో డెఫినెట్ గా ఫ్యామిలీ ఆడియన్స్ కనెక్ట్ అవుతారు

**నాగార్జున గారి క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

- చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆయన ఫస్ట్ టైం విలన్ క్యారెక్టర్ చేశారు. తెలుగు ఆడియన్స్ అందరు చాలా సర్ ప్రైజ్ అవుతారు.

**డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ గురించి?**

-ఆయన చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనకి ఏం కావాలో చాలా పర్ఫెక్ట్ గా తెలుసు. ఆయనతో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉంటుంది.

**అమీర్ ఖాన్ గారితో మీకు సీన్స్ ఉంటాయా?**

వుంటాయి. అమీర్ ఖాన్ గారు ఫ్యామిలీ ఫ్రెండ్స్. నా లైఫ్ లో ఒక ఇంపార్టెంట్ ఫేజ్ అమీర్ గారి ఫ్యామిలీ తోడుగా ఉంది. అమీర్ గారితో కలిసి పనిచేయడం చాలా స్పెషల్ ఎక్స్పిరియన్స్.

**నిర్మాతల గురించి?**

చాలా పెద్ద స్కేల్లో తీసిన సినిమా ఇది. కథకి అవసరమైన బడ్జెట్ ని ఎక్కడ రాజీ పడకుండా పెట్టారు.

**సినిమా పూర్తిగా చూశారా?**

ఇంకా పూర్తిగా చూడలేదు. డబ్బింగ్ ఫినిష్ చేశాను. ఇంకొన్ని పోర్షన్స్ చూశాను. ఇప్పటివరకు చూసినదంతా చాలా అద్భుతంగా ఉంది.

**అనిరుథ్ మ్యూజిక్ గురించి?**

అనిరుథ్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. తన విషయంలో చాలా ప్రౌడ్ గా ఉంటుంది. ఇప్పుడు తన మ్యూజిక్ సినిమానే ఎలివేట్ చేస్తుంది. ఈ సినిమాల్లో కూడా బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారు

**డీవోపీ గిరీష్ గురించి?**

గిరీష్ గారు డైరెక్టర్స్ డిఓపి. ఆయన దర్శకుడు మనసులో ఏముందో తెలుసుకుని విజువలైజ్ చేసే టెక్నీషియన్. విక్రమ్ లో ఆయన వర్క్ అందరికీ నచ్చింది. ఈ సినిమాలో కూడా చాలా అద్భుతమైన విజువల్స్ ఉంటాయి.

**రజినీకాంత్ గారు, కమల్ హాసన్ గారి గురించి అప్పటి రోజుల గురించి మీతో షేర్ చేసుకునేవారా?**

-ఆ రోజుల గురించి నాన్నగారితో ఆయనకున్న స్నేహం గురించి ఆ వర్కింగ్ స్టైల్ గురించి చాలా విషయాలు షేర్ చేసుకున్నారు. నిజంగా వారిది యూనిక్ బాండింగ్.

**మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

డ్రీమ్ రోల్స్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవు కానీ. నాకు మ్యూజిక్ అంటే చాలా ఇష్టం. నేను కూడా ఒక మ్యుజిషియన్ ని .ఎప్పుడైనా ఒక మ్యుజిషియన్ రోల్ ని ప్లే చేయాలనుంది.

**చాలా లాంగ్ కెరీర్ వున్న హీరోయిన్స్ లో మీరు ఒకరు. ఈ జర్నీ గురించి ఏం చెప్తారు?**

ఇదంతా బ్లెస్సింగ్ అని భావిస్తున్నాను. నేను వర్క్ ని ఎంజాయ్ చేశాను. భవిష్యత్తు గురించి ఎక్కువ ఆలోచించలేదు. మనకొచ్చిన ప్రాజెక్టు ఎంతవరకు న్యాయం చేయాలనే దానిమీద నా అదృష్టంతా వుంటుంది. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను.

**కూలీ గురించి ఒక మాటలో చెప్పాలంటే?**

-కూలీ ఫుల్ ఎంటర్టైనర్. చాలా అద్భుతమైన యాక్షన్ ఉంది. అలాగే మంచి కథ ఎమోషనల్ కోర్ కూడా ఉంది. కచ్చితంగా ఆడియన్స్ అందరు చాలా ఎంజాయ్ చేస్తారు.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?**

-లాస్ట్ ఇయర్ అంతా కూలీతోనే బిజీగా ఉన్నాను. ఇప్పుడు కథలు వింటున్నాను. కొత్త డైరెక్టర్స్, కొత్త రైటర్స్, అందరితో కలిసి పని చేయాలనే ఆసక్తి ఉంది. తెలుగులో కొన్ని స్టోరీస్ విన్నాను. త్వరలోనే అనౌన్స్మెంట్ ఉంటుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756